

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి   బుధవారం 02 జూన్ 2021   సంపుటి : 02   సంచిక :316   పేజీలు : 4   వెల : రూ 3-00

## కొత్త పెళ్లికొడుకు పింఛన్ పంపిణీ

కోసిగి కోసిగిమండలం జంపాపురం గ్రామంలో మంగళవారం నాడు గ్రామవాలంటరీ మాన్యం.శివ శంకర్ కొత్త పెళ్లి కొడుకుగా ముస్తాబవుతున్న సమయంలో జూన్ ఒకటి తేదీ కావున పింఛన్లు పంపిణీ చేయాలని వృత్తిధర్మం వదలకుండా పెళ్ళికొడుకు వేషంలో తన బాధ్యతలు మర్చిపోకుండా ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీచేసి వారి చేతుల మీదుగా ఆశీర్వాదం పొందిన గ్రామవాలంటరీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,కోసిగి మండల వైసిపి ఇన్చార్జి మురళీ మోహన్ రెడ్డి గ్రామంలో వాలంటరీగా గుర్తించి నాకు పదవీ ఇచ్చి నందుకు వారికి రుణపడి, నాబాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తునాన్ని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,మురళీ మోహన్ రెడ్డి,గ్రామ నాయకుల పేర్లు నిలబెడతానని గ్రామ వాలంటరీ శివశంకర్ తెలియజేశారు.

## కోవిడ్ బాధిత అనాథలకు పీఎం-కేర్స్ పథకం వివరాలివ్వండి : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : కోవిడ్-19 మహమ్మారి కారణంగా అనాథలైన బాలల సంక్షేమం కోసం ప్రకటించిన పథకం వివరాలను సమర్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కోరింది. ఈ పథకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. పీఎం-కేర్స్ ఫండ్ నుంచి నిధులను అంద జేసే ఈ పథకంపై పర్యవేక్షణకు సంబంధి ంచిన వివరాలను కూడా తెలియజేయాలని అత్యున్నత న్యాయస్థానం కోరింది. కోవిడ్-19 వల్ల అనాథలైన బాలల వివరాలను ఎప్పటికప్పుడు జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) పోర్టల్‌లో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు కోరింది. ఈ అంశంపై సోమ వారం విచారణ జరపనున్నట్లు తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 29న "పీఎం-కేర్స్ ఫర్ చిల్డ్రన్‌వవ పథకాన్ని ప్రకటించారు. దీని ప్రకారం, కోవిడ్-19 కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన బాలలకు రూ.10 లక్షలతో కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తారు. దీనిని ఆ బాలల పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తారు. ఇటువంటి బాలల విద్యకు అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఇటువంటి అనాథ బాలల వయసు 18 సంవత్సరాల నుంచి 23 సంవత్సరాలు వచ్చే వరకు నెలవారీ ఆర్థిక సాయం అందజేస్తారు. వయసు 23 సంవత్సరాలు నిండిన తర్వాత రూ.10 లక్షలు ఏకమొత్తంగా చెల్లిస్తారు. ఈ పథకాన్ని ప్రకటించిన సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బాలలు భావి భారత దేశ ప్రతినిధులని తెలిపారు. వారి భవిష్యత్తు కోసం, వారు దృఢమైన పౌరులుగా ఎదిగేలా చేయడం కోసం ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తుందన్నారు.

## కాకినాడ ఫిషింగ్ హార్బర్‌పై దృష్టి పెట్టండి: సీఎం జగన్



అమరావతి: అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఏఐఎఫ్) ప్రాజెక్టులపై మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ మార్కెటింగ్, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య (ఏపీడీడీసీఎఫ్), మత్స్యశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పశు సంవర్ధక విభాగాలలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులను సమీక్షించారు.సమీక్ష సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. "ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలో పూర్తి కావాలి. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల మధ్య అనుసంధానం సమర్థవంతంగా ఉండాలి. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి అన్ని ప్రాజెక్టులు ఏర్పాటు కావాలి. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ప్రతి 15 రోజులకోసారి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అధికారుల స్థాయిలో ప్రతి ఆదివారం సమీక్ష చేయాలివవ అని అధికారులను ఆదేశించారు.

కాకినాడ ఫిషింగ్ హార్బర్‌పై దృష్టి పెట్టండి: సీఎం జగన్

ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు, కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ తయారు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. అదే విధంగా విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన నిర్దేశించారు. కాగా, అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఏఐఎఫ్) ప్రాజెక్టులకు సంబంధించి ఆయా రంగాలు, విభాగాలలో వివిధ ప్రాజెక్టుల, పనుల పురోగతిని సమావేశంలో అధికారులు వివరించారు. ఆ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ.15,743 కోట్లు అని తెలిపారు.

## రెండేళ్లు గడిచినా బాబులో పరివర్తన రాలేదు: విజయసాయిరెడ్డి

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా విమర్శనాస్త్రలు సంధించారు. ఎన్నికల్లో పరాజయం పాలై రెండేళ్లు గడిచినా బాబులో ఇప్పటికీ పరివర్తన రాలేదని దుయ్యబట్టారు. ఎందుకు ఓడానో తెలియదని..తనను అర్థం చేసుకునే శక్తి లేకే ఓడించారని ప్రజలను నిందిస్తున్నాడని మండిపడ్డారు. ఎగ్జామ్ బాగా



రాసినా పేపర్లు దిద్దిన టీచర్ కావాలనే ఫెయిల్ చేశారని విద్యార్థి ఏడ్చినట్లు ఉంది బాబు వ్యవహారమని వ్యంగ్యాస్త్రలు సంధించారు.

## వ్యాక్సినేషన్‌లో ఏపీ రికార్డ్

**ఏపీలో కోటి మందికి పూర్తి వ్యాక్సినేషన్**

**కోటి మందికి కరోనా నుంచి రక్షణ**

అమరావతి: కోవిడ్ సంక్షోభ సమయం, వ్యాక్సిన్ల కొరత తదితర సమస్యలకు ఎదురీదుతూ ఏపీ ప్రభుత్వం సంచలనం సృష్టించింది. రికార్డు స్థాయిలో కోటి మందికి ఫస్ట్, సెకండ్ డోసు టీకాలు అందించింది. రాష్ట్ర జనాభాలో దాదాపు 20 శాతం మందికి టీకాలు అందించింది. వ్యాక్సినేషన్‌లో దేశ సగటును దాటేసి ఏపీ దూసుకుపోతుంది. కోటి దాటారుఏపీలో ఫస్ట్, సెకండ్ డోస్ టీకాలు తీసుకున్న వారి సంఖ్య కోటి దాటింది. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం ఏపీలో మొదటి, రెండో తీసుకున్నవారు 1,00,17,712 మందిగా ఉన్నారు. కేవలం మొదటి డోసు తీసుకున్నవారి సంఖ్య 74,92,944గా నమోదయ్యింది. ఇక స్పెషల్ డ్రైవ్ ద్వారా రెండో డోసు తీసుకున్నవారి సంఖ్య 25,24,768గా ఉంది. ప్రత్యేక కృషికరోనా సెకండ్ వేవ్ కల్లోలం సృష్టించడంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని సీఎం జగన్ అప్రమత్తం చేశారు. అనునిత్యం సమీక్షలు నిర్వహిస్తూ కొవిడ్‌ను



కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించారు. కొవిడ్ వైద్య సేవల్లో ఎక్కడ అంతరాయం రాకుండా చూశారు. మరోవైపు వ్యాక్సినేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రా(ష్టానికి సకాలంలో కోవీషీల్డ్, కోవాగ్జిన్ వ్యాక్సిన్లు వచ్చేలా వ్యూహం రచించారు. రా(ష్టానికి కేటాయించిన వ్యాక్సిన్లను ఆలస్యం చేయకుండా యుద్ధప్రతిపాదికన ప్రజలకు అందించారు. దీంతో అతి తక్కువ కాలంలోనే కోటి మందికి కరోనా నుంచి రక్షణ కల్పించగలిగారు.

## మాజీ సీఎస్ ఎస్వీ ప్రసాద్ కన్నుమూత: సీఎం జగన్ ది(గ్భాంతి



హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎస్వీ ప్రసాద్ కన్నుమూశారు. ఆయన కరోనాతో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో తుది శ్వాస విడిచారు. 2010లో ఉమ్మడి ఏపీలో సీఎస్‌గా పనిచేసిన ఎస్వీ ప్రసాద్ పలువురు ముఖ్యమంత్రులకు కార్యదర్శిగా పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ఎస్వీ ప్రసాద్ విజిలెన్స్ కమిషనర్‌గా పనిచేశారు. ఆయన 1975 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి.

ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం:

మాజీ సీఎస్ ఎస్వీ ప్రసాద్ మృతి పట్ల ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ది(గ్భాంతికి లోనయ్యారు. ఎస్వీ ప్రసాద్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరిపాలనలో ఎస్వీ ప్రసాద్ తనదైన ముద్ర వేశారని సీఎం వైఎస్ జగన్ గుర్తు చేసుకున్నారు.

చిరంజీవి సంతాపం:


మాజీ సీఎస్ ఎస్వీ ప్రసాద్ మృతి పట్ల సినీ నటుడు చిరంజీవి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావు

విజయవాడ: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ) ఎండీగా ద్వారకా తిరుమలరావు బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎండీకి అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ప్రజలకు ఆర్టీసీ ద్వారా మరింత మెరుగైన రవాణా సేవలు అందిస్తానని తెలిపారు. కోవిడ్ తో విపత్కర పరిస్థితిల్లోనూ ఆర్టీసీ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహిస్తున్నారని ద్వారకా తిరుమలరావు అభినందించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం ద్వారకా తిరుమలరావు ఇలా మాట్లాడారు. "ఆర్టీసీ ఎండీగా ప్రభుత్వం నన్ను నియమించినందుకు చాలా సంతోషపడుతున్నా. ప్రభుత్వం నాపై గురుతర బాధ్యతలు అప్పగించింది. ఆర్టీసీ సిబ్బంది సంక్షేమానికి అన్ని విధాలా కృషి చేస్తా. ఆర్టీసీ ఆర్థిక స్థితిగతులను పూర్తిగా అధ్యయనం చేస్తా. ఆర్టీసీని లాభాల బాటలో నడిపేందుకు నా వంతు ప్రయత్నాలు చేస్తా. దీనికోసం తగిన ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్తా. ఆర్టీసీని లాభాల బాటలో నడిపేందుకు ప్రయత్నిస్తావ అని ద్వారకా తిరుమలరావు తెలిపారు




## త్వరగా వ్యాక్సినేషన్ ప్రక్రియ ముగిసేలా ప్రార్థించండి : జస్టిస్ చంద్రచూడ్



న్యూఢిల్లీ: కోవిడ్ టీకాలు వీలైనంత త్వరగా దేశ ప్రజలందరూ తీసుకునేలా దేవుడిని ప్రార్థించాలని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. ఇవాళ సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కోవిడ్ వల్ల గత ఏడాది నుంచి సుప్రీంకోర్టులో భౌతికంగా కేసు విచారణలు జరగడం లేదు. గత మార్చి నుంచి అత్యున్నత న్యాయస్థానం కేసులన్నింటినీ వర్చువల్‌గా విచారిస్తున్నది. అయితే ఇవాళ ఓ కేసులో పిటిషనర్ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసు మళ్లీ సుప్రీంలో విచారణకు వచ్చే సమయానికి .. భౌతిక విచారణ జరగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన అన్నారు. అప్పుడు జస్టిస్ చంద్రచూడ్ స్పందిస్తూ.. కోవిడ్ టీకాలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, అప్పుడే మనం ఫిజికల్‌గా విచారణలు చేపట్టే వీలు అవుతుందని అన్నారు. కరోనా మహమ్మారిని ఎదుర్కోవాలంటే వ్యాక్సినేషన్ కీలకమైన ప్రక్రియ అని జస్టిస్ చంద్రచూడ్ మరోసారి తన మాటల్లో వ్యక్తం చేశారు. కరోనా ఆంక్షల వల్ల కీలకమైన కేసులను కేవలం వర్చువల్ రీతిలోనే సుప్రీంకోర్టులో వాదిస్తున్నారు. సోమవారం కూడా ఓ సుమోటో కేసులో జస్టిస్ చంద్రచూడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. వ్యాక్సిన్లను కేంద్రం వేరువేరు ధరలకు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. వ్యాక్సిన్ విధానానికి సంబంధించిన డాక్యుమెంట్‌ను ఇవ్వాలని జస్టిస్ చంద్రచూడ్ కేంద్రాన్ని ఆదేశించారు.

## ఏపీలో కొత్తగా 11,303 కరోనా కేసులు..

అమరావతి: గడిచిన 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 93,704 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 11,303 కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అదే విధంగా, కరోనా కారణంగా 104 మంది మరణించారు. కాగా, గత 24 గంటల్లో ఈ మహమ్మారి బారినుండి 18,257 మంది కోలుకున్నారు. ఇప్పటి వరకు ఏపీ రాష్ట్రంలో మొత్తంగా.. 15 లక్షల 46 వేల 617 మంది కరోనా నుండి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.ప్రస్తుతం 1,46,737 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇప్పటి వరకు ఏపీలో 1,93,50,008 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈమేరకు ఏపీ రాష్ట్రవైద్యారోగ్య శాఖ మంగళ వారం కరోనాపై హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది.





## వ్యాక్సిన్ల ఎగుమతిపై భారత్ నిషేధం

**ఇబ్బందిపడుతున్న సుమారు 91 దేశాలు..డబ్లు హెచ్ ఓ**

న్యూఢిల్లీ జూన్ 1 వ్యాక్సిన్ల ఎగుమతిపై భారత్ నిషేధం విధించడం వల్ల సుమారు 91 దేశాలు కొత్త కరోనా వేరియంట్లతో ఇబ్బందిపడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ సైంటిస్టు సౌమ్యా స్వామినాథన్ తెలిపారు. పుణెలోని సీరం సంస్థతో పాటు ఆస్ట్రాజెనికా కంపెనీలు ప్రపంచ ఆరోగ్య సంస్థకు ఒప్పందం ప్రకారం వ్యాక్సిన్లు సరఫరా చేయాలి. అతి పేద ఆఫ్రికా దేశాలకు ఆ టీకాలను అందించాల్సి ఉంది. కానీ భారత్ నుంచి వ్యాక్సిన్ల ఎగుమతి లేకపోవడం వల్ల 91 దేశాలు టీకాల కోసం ఎదురుచూస్తున్నాయని ఆమె అన్నారు.ః.1.617.2 వేరియంట్ వైరస్ ఇండియాలో పెను విషాదం సృష్టించిన విషయం తెలిసిందే. దీంతో వ్యాక్సిన్లను ఇతర దేశాలకు ఇండియా అమ్మేందుకు నిరాకరించింది. ః.1.617.2 వేరియంట్ విజృంభిస్తున్న నేపథ్యంలో పేద ఆఫ్రికా దేశాల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని సౌమ్యా తెలిపారు. కొత్త కొత్త వేరియంట్ల అతి వేగంగా విస్తరిస్తున్న కారణంగా పరిస్థితులు అదుపు తప్పే ప్రమాదం ఉందన్నారు. డబ్ల్యూహెచ్‌వోలోని గవి ఒప్పందం ప్రకారం పేద దేశాలకు ఆస్ట్రాజెనికా, సీరం సంస్థలు సుమారు వంద కోట్ల టీకాలను సరఫరా చేయాలని, కానీ అలా జరగడం లేదని ఆమె అన్నారు.ఆఫ్రికా దేశాల్లో కేవలం 0.5 శాతం మంది మాత్రమే కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నట్లు స్వామినాథన్ తెలిపారు. వ్యాక్సిన్ పంపిణీలో అసమానతలు ఇలాగే ఉంటే.. పేద దేశాలు మరింత ప్రభావానికి లోనయ్యే అవకాశాలు ఉన్నట్లు ఆమె చెప్పారు.

# సంపాదకీయం

బుధవారం 02 జూన్ 2021

## సంఘ్ నుంచి డేంజర్ బెల్స్

బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లోనూ ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్ షా పై పార్టీలో పలుకుబడి దిగజారింది. దశాబ్దం పై నుంచి అధ్యక్ష స్థానంలో సర్ సంఘ్ చాలక్ గా వ్యవహరిస్తున్న మోహన్ భగవత్ సూటిగానే విమర్శలను ఎక్కుపెడుతున్నారు. ఇటీవల కరోనా విజృంభణలో ప్రభుత్వ బాధ్యత ఉందని కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారు. విపక్షాలు, వామపక్ష వాదులు భగవత్ మాటలనే ప్రాతిపదికగా చేసుకుంటూ తీవ్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ సమరం సాగిస్తు?న్నారు. ఆయన మాటలను ఖండించలేక అలాగని చూస్తూ ఊరుకోలేక మోడీ, షా లు సతమతమవుతున్నారు. ప్రభుత్వం చేసే ప్రతి తప్పునూ చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం లేదని తన మాటల ద్వారా ఆర్ఎస్ ఎస్ శ్రేణులకు భగవత్ సంకేతాలు పంపించారు. కేంద్రంలోని అగ్రనాయకులిద్దరికీ ఇవి డేంజర్ బెల్స్ కిందే లెక్క. అందుకే సంఘ్ పరివార్ తో తమ సంబంధాలను మెరుగు పరుచుకోవడానికి నాయకులిద్దరూ కలిసి కట్టుగా రంగంలోకి దిగారు. ఆర్ఎస్ఎస్ అగ్రనాయకుడైన భగవత్ కొంతకాలంగా ప్రభుత్వ తీరుపై అసహనంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీజేపీలో వ్యక్తి ఆరాధన పతాకస్తాయికి చేరడం పట్ల ఆయన ఆవేదనతో ఉన్నట్లుగా చెబుతున్నారు. నాయకుడిగా ఎవరున్నా సైద్ధాంతిక అంశాల్లో రాజీపడకూడదనేది ఆర్ఎస్ ఎస్ మార్గదర్శకాల్లో కీలకమైనది. ప్రస్తుతం ప్రదాని నరేంద్రమోడీ పార్టీని మించిన ఇమేజ్ తో ఎదిగిపోయారు. ఆర్ ఎస్ ఎస్ ను సైతం కాదని బీజేపీకి ప్రత్యేక అజెండాను రూపకల్పన చేసే స్తాయికి చేరుకున్నారు. తాము పెంచి పోషించిన సంస్థ బీజేపీ. దేశంలో కమలం పార్టీ రాజకీయాధికారానికి రావడానికి శక్తి వంచన లేకుండా ఆర్ఎస్ ఎస్ కార్యకర్తలు కృషి చేశారు. మోడీ ఇమేజ్ బీజేపీ విజయానికి తోడ్పడిన మాట వాస్తవమే. కానీ పునాదులుగా నిలిచి ఆ సౌధాన్ని నిలిపింది మాత్రం ఆర్ ఎస్ ఎస్. అని బీజేపీ నాయకులు సైతం ఒప్పుకుంటారు. ప్రస్తుతం బీజేపీలో మోడీ, షా లకు ప్రత్యామ్నాయ నాయకత్వం ఇవ్వగలిగిన వారెవరూ లేరన్న వాతావరణం ఏర్పడింది. దీనిని ఆర్ ఎస్ ఎస్ జీర్ణించుకోలేక పోతోంది. సైద్ధాంతికంగా బీజేపీ పక్కదారి పడుతుందని, వ్యక్తి నియంతృత్వం ప్రమాదమని భావిస్తోంది. అందుకే భగవత్ నోటి నుంచి అసమ్మతి స్వరాలు వినవస్తున్నాయి. ఆర్ఎస్ఎస్ కు జనరల్ సెక్రటరీ హోదాలో సర్ కార్యవాహ్ గా కర్ణాటకకు చెందిన దత్తాత్రేయ హోసబలే రెండు నెలల క్రితమే బాధ్యతలు స్వీకరించారు. సంఘ్ చాలక్ తర్వాత అత్యంత ముఖ్య నాయకుడు ఆయన. మోడీ, అమిత్ షాలు ఆయనతో నేరుగా సమావేశమయ్యారు. కొన్ని గంటల పాటు వివిధ అంశాలు చర్చించారు. దేశంలో ప్రతిపక్సాలన్నీ ఏకమవుతున్నాయి. కరోనాను సాకుగా చేసుకుంటూ దాడిని ఉద్ధృతం చేశాయి. ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరవుతోంది. నేరుగా ప్రధానినే టార్గెట్ చేస్తున్నాయి. ఇంతవరకూ ప్రతిపక్షాలకు దీటైన సమాధానం మోడీ చెప్పలేకపోయారు. కరోనా కట్టడిలో విఫల ప్రదానిగా, అసమర్థునిగా ఆయనపై ప్రతిపక్సాలు ముద్ర వేశాయి. గతంలో వివిధ అంశాల్లో ప్రతిపక్షాలు ప్రదానిపై దాడి చేస్తే సోషల్ మీడియాలో విపక్సాలను ప్రజలు ఏకి పారేసే వారు. కానీ విచిత్రంగా ఈసారి ప్రతిపక్షాల వాదనకే ప్రజల మద్దతు లభిస్తోంది. ఈ నేపథ్యంలో సొంత సంస్థ ఆర్ఎస్ ఎస్ కూడా తమను దూరంగా పెడితే ఏం జరుగుతుందో మోడీ, షా లకు తెలుసు. అందుకే దేశంలో రాజకీయ పరిస్థితులను, తాము చేస్తున్న క్రుషిని వివరిస్తూ సత్సంబంధాలను నెలకొల్పుకునేందుకు కార్యవాహ్ తో కథాకమామిషు మొదలు పెట్టారని ప్రచారం మొదలైంది. బీజేపీ కి అత్యధిక సీట్లు కట్టబెట్టిన రాష్ట్రం ఉత్తరప్రదేశ్. అక్కడ ఏమాత్రం తేడా వచ్చినా కేంద్రంలో అదికారం గల్లంతు కావడం ఖాయం. ఇటీవల రాజకీయంగా ఉత్తరప్రదేశ్ లో తీవ్రమైన మార్పులు కనిపిస్తున్నాయి. తాజాగా జరిగిన స్తానిక ఎన్నికల్లో కీలకమైన ప్రాంతాల్లో పార్టీ పట్టు కోల్పోయింది. ప్రధాని ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాశి ప్రాంతంలోనూ పరాజయం పాలయ్యింది. గత ఎన్నికల్లో ప్రధానికి ఇక్కడ 63శాతంపైగా ఓట్లు లభించాయి. సమాజ్ వాదీ, కాంగ్రెసు పార్టీలు రెండూ కలిసి మూడు లక్షల పైచిలుకు ఓట్లు మాత్రమే తెచ్చుకుంటే ప్రదాని ఆరులక్షల డెబ్భైవేల ఓట్లతో ఘన విజయం సాధించారు. అటువంటి ప్రాంతంలో పంచాయతీ ఎన్నికల్లో పతనం కావడం పరిస్థితులకు అద్దం పడుతోంది. రాష్ట్ర రాజధాని లక్నో ప్రాంతంలోనూ పార్టీకి పట్టు చిక్కలేదు. ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన గోరఖ్ పూర్ ప్రాంతంలోనూ ఘోరమైన అవమానమే మిగిలింది. మరోవైపు పశ్చిమ ఉత్తరప్రదేశ్ లో వ్యవసాయ చట్టాల రద్దు కోరుతూ రైతులు ఆందోళనలు సాగిస్తున్నారు. ఇవన్నీ రాజకీయంగా ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో యూపీలో ఎన్నికలు జరగాల్సి ఉంది. అందువల్ల తక్షణం ఉత్తరప్రదేశ్ లో పరిస్థితులను చక్కదిద్దుకోవాలి. ఆర్ఎస్ఎస్ ప్రభావం అక్కడ చాలా ఎక్కువ. కలిసి కట్టుగా నడిచేట్లుగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకత్వాలు నిర్ణయం తీసుకుంటేనే సత్ఫలితాలు లభించేందుకు అవకాశం ఉంటుందని మోడీ, షా లకు తెలుసు. అందుకే తమ రాజకీయ వ్యూహాల్లో భాగంగా ముందుగా ఆర్ ఎస్ ఎస్ ను కూల్ చేసే పయత్నాల్లో పడ్డారు.

# జనసేన.. పూర్తిగా మార్పు...




విజయవాడ, జూన్ 1, (న్యూస్ పల్స్)ఏ సినిమాకు అయినా క్లైమాక్స్ అన్నది మూలాధారం. అది గట్టిగా ఉంటే సినిమా సూపర్ హిట్టే. ఇదివరకు మాటేమో కానీ ఇపుడు రాజకీయాలు అంటే ఎన్నికలకు ఏడాది ముందే కథ అంతా మారుతోంది. మరి సినీ హీరో కమ్ పొలిటికల్ లీడర్ అయిన పవన్ కళ్యాణ్ కంటే క్లైమాక్స్ కథలు ఎవరికి బాగా తెలుస్తాయి. అందుకే పవన్ తన సినిమాను హిట్ చేసిన మాదిరిగానే పొలిటికల్ మూవీని కూడా హిట్ కొట్టించాలనుకుంటున్నాడుట. అంటే సార్వత్రిక ఎన్నికలకు ఏడాది ముందు 2023లో పవన్ కళ్యాణ్ అసలైన పాలిటిక్స్ స్టార్ట్ అవుతుందిట. అంతవరకూ ఏం చేస్తారు అంటే పవన్ కళ్యాణ్ వరసపెట్టి సినిమాలు చేస్తారుట. నిజానికి ఈపాటికి కరోనా అన్నది లేకపోతే పవన్ చేసిన చాలా సినిమాలు థియేటర్లలోకి వచ్చేవి. పవన్ కూడా 2022 తరువాత ఏపీలో రాజకీయ రథాన్ని జోరుగా నడిపేవాడు. కానీ ఇపుడు మొత్తం షెడ్యూల్ మారిపోయింది. అందుకే సినిమాలు ముందు చకచకా చేసేసి 2023 నుంచి ఏపీ రాజకీయ తెరపైన వెలిగిపోవాలని పవన్ కళ్యాణ్ ప్లాన్ చేసుకుంటున్నాడుట. అంతవరకూ ఆయన ఎత్తులు పొత్తులు వ్యూహాలు అన్నీ కూడా అలా అట్టేపెడతారుట. బీజేపీతో బంధం కుదరదు, పొసగదు ఇదీ జనసేనలో వినిపిస్తున్న మాట. ఎంత ఎగిరినా కూడా ఏపీలో జనసేన బలం అయిదు శాతం మించడంలేదు. బీజేపీకి ఎంత చేయి కాపు ఇచ్చినా ఒక శాతం కంటే ఎదగలేకపోతోంది. ఈ రెండు పార్టీలు కలిస్తే ఆరు శాతం ఓట్లు తప్ప ఎక్కువగా వచ్చే చాన్స్ లేదు. అదే ముప్పయి అయిదు శాతం ఓట్లు ఉన్న టీడీపీలో కలిస్తేనే వైసీపీని ఎదిరించగలమని పవన్ ఆలోచిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటికిపుడు బీజేపీతో దోస్తీ కట్ అంటే చిన్నపిల్లాటగా ఉంటుంది. పైగా పొత్తులు పెట్టుకోవడం, విడిపోవడం పవన్ కళ్యాణ్ కి అలవాటే అన్న చెడ్డ పేరూ కూడా వస్తుంది. అందుకే 2023 దాకా ఫుల్ సైలెంట్ గా ఉండి ఒక్కసారి కాషాయానికి తలాక్ అనేసి టీడీపీతో కొత్త పొత్తుకు జనసేనాని తెర తీస్తారు అన్నది వినిపిస్తున్న మాట. మరి టీడీపీతో పొత్తు పెట్టుకుంటే పవన్ కళ్యాణ్ కి ఏంటి లాభం అన్న మాట కూడా ఉంది. కానీ పవన్ కళ్యాణ్ కి జగన్ మాజీ సీఎం కావడమే ముఖ్యం అన్న మాట వినిపిస్తోంది. టీడీపీ అధికారంలోకి వచ్చినా భాగస్వామ్యం తీసుకుని తన పార్టీని విస్తరించుకోవచ్చు అన్నది పవన్ ఆలోచనగా చెబుతున్నారు. మరో సారి జగన్ వస్తే మాత్రం రాజకీయాలకే స్వస్తి పలకాల్సి ఉంటుందన్న ఆలోచనతోనే టీడీపీ తో జట్టు కట్టేందుకు మొగ్గ చూపిస్తున్నారు అంటున్నారు. ఈ మేరకు రెండు పార్టీల మధ్య కూడా రాయబేరాలు సాగుతున్నాయని కూడా తెలుస్తోంది. మొత్తానికి చూస్తుంటే 2014 ఎన్నికల ముందు వచ్చి మొత్తం పొలిటికల్ సినేరియాను మార్చేసినట్లుగా 2024లో కూడా క్లైమాక్స్ లో వచ్చి మొత్తం ఏపీ పొలిటికల్ సినిమాను తామే మారుస్తామని జనసేన నేతలు ధీమాగా చెబుతు

# పేరుకు మాత్రమే ప్లాస్టిక్ బ్యాగ్స్ నిషేధం



ఏలూరు జూన్ 1, (న్యూస్ పల్స్)ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యమనిచెప్పే అధికారులకు ఎక్కడికక్కడ గుట్టలుగా ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోతున్నా పట్టించుకోవడం లేదు. ఎక్కువగా ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణం కాలుష్యమై ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం శీతాకాలం, వర్షాకాలంలో కూడా వేడి పెరగడానికి ప్లాస్టిక్ వాడకమే కారణమని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. 40 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల కవర్లను వాడడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందc హెచ్చరిస్తున్నారుప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పు అన్ని తెలిసినా అధికారులు వాటి నివారించడంలో విఫలమౌతున్నారు. ప్లాస్టిక్ వాడితే కేసులు, జరిమానా అంటూ ఆర్భాటాలే తప్ప చేసేదేమీ లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. . అయితే హోటల్, చిల్లర దుకాణాలు, మార్కెట్లో, కూల్డ్రింక్షాపుల్లో ప్లాస్టిక్ కవర్లను విచ్చల విడిగా ఉపయోగిస్తున్నా అధికారుల దాడులు మాత్రం నామమాత్రమే. గతంలో దుకాణానికి వెళ్తే సంచి పట్టుకుని వెళ్లేవారు. ప్రస్తుతం దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు ఇస్తున్న నేపథ్యంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. వాటిని ఆవులు, మేకలు తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్లాస్టిక్ వల్ల అనర్థాలు జరుగుతున్నా వాటిని వీడడం లేదు. వేడి పదార్థాలను కవర్లలో వేయడం వల్ల ప్లాస్టిక్ కరిగి కొత్త రోగాలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లను కాలిస్తే దాcనుంచి వెదజల్లే విషవాయువులు ఊపిరితిత్తులకు హాని కలిగిస్తాయని వైద్యులు అంటున్నారు. ఎక్కడ పడితే అక్కడ కవర్లు పారేయడంతో అవి డ్రెయినేజీల్లో అడ్డుపడి మురుగునీరు ప్రవహించడం లేదు. దీంతో డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా తయారై దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఇటీవలకాలంలో నరసాపురం పట్టణం, మండలంలో ప్రతి దుకాణంలోనూ ప్లాస్టిక్ కవర్లను విcయోగిస్తున్నారు. అయినా అధికారులు చర్యలు తీసుకcన్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాస్టిక్ విక్రయ దుకాణాలపై దాడులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# లాస్ట్ చాన్స్ స్లోగన్ తో చంద్రబాబు



గుంటూరు, జూన్ 1, (న్యూస్ పల్స్)ఒక్క చాన్స్ అంటూ ఒక సినిమాలో హీరోయిన్ సంగీత సినీ పెద్దల చుట్టూ తిరుగుతుంది. ఇక ఏపీ రాజకీయాల వరకూ చూస్తే ఒక్క చాన్స్ అంటూ చాలా మంది నాయకులే జనాలను అడిగారు. కానీ వారు కొందరినే ఆదరించారు. నాడు ఎన్టీయార్ టీడీపీతో ఒక్క చాన్స్ అని వస్తే ఒకటి కాదు అనేక అవకాశాలు తెలుగు జనాలు ఇచ్చారు. ఆ తరువాత కాంగ్రెస్ సారధిగా వైఎస్సార్ వస్తే ఆయనకూ రెండు చాన్సులు ఇచ్చారు. జగన్ ఒక్క చాన్స్ అంటే ఏకంగా 151 సీట్లతో బంపర్ మెజారిటీ ఇచ్చి గెలిపించారు. మరి లాస్ట్ చాన్స్ రాజకీయ కథల సంగతేంటి అంటే వీటికి కూడా మంచి సక్సెస్ ట్రాక్ రికార్డ్ ఉంది.ఏడాది బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ తనకు ఇదే లస్ట్ చాన్స్ అంటూ జనాలకు అప్పీల్ చేసుకున్నారు. తాను మళ్లీ పోటీ చేయను, ముఖ్యమంత్రిగా కూడా ఇకపైన కనిపించను అంటూ చెప్పుకున్నారు. మొత్తానికి ఆయనతో పాటు బీజేపీ కూటమిని జనాలు గెలిపించారు. నితీష్ లాస్ట్ చాన్స్ ని అలా ఎంజాయ్ చేస్తున్నారు. ఏపీలో చూసుకుంటే అలాంటి లాస్ట్ చాన్స్ కోసమే చంద్రబాబు ఆశగా ఎదురుచూస్తున్నారుట. అదిరిపోయో స్లోగన్ ఉండాలి కానీ అది గన్ లా పేలుతుంది అంటారు. చంద్రబాబు అలాంటి స్లోగన్ ని మూడేళ్ళకు ముందే రెడీ చేసి పెట్టుకున్నారు అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి జనంలోకి వెళ్ళి గట్టిగానే నినదిస్తారుట. అది సక్సెస్ అయితే పీఠం టీడీపీదే అన్నదే తమ్ముళ్ల ధీమా. 2024 నాటికి చంద్రబాబుకు 74 ఏళ్ళు నిండిపోతాయి. అంటే భారత దేశాన సీనియర్ మోస్ట్ రాజకీయ నేత అన్న మాట. అందువల్ల తనకు ఇవే చివరి ఎన్నికలు అంటూ చంద్రబాబు జనాల ముందుకు వెళ్తారని అంటున్నారు. 2029 ఎన్నికల్లో తాను అసలు పోటీ చేయను అని ఒట్టేసి మరీ చెబుతారుట. ఏపీని అభివృద్ధి చేయడమే కాదు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన జీవితాశయమని, లాస్ట్ చాన్స్ ఇస్తే అలా ప్రజా సేవ చేసుకుంటాను అని బాబు అప్పీల్ చేయబోతారు అన్నది పసుపు పార్టీలో జరుగుతున్న ప్రచారం. ఈ లాస్ట్ చాన్స్ అన్నది చంద్రబాబు కోసం కానే కాదు. లోకేష్ కోసం అన్నది అందరికీ తెలిసిందే. 2024లో ఏపీ జనాలను బతిమాలుకునో బామాలుకునో అధికారం సంపాదించుకుంటే కొన్నాళ్ళ పాటు తాను సీఎంగా పాలించి ఆ మీదట లోకేష్ కి పట్టాభిషేకం చేయాలన్నది చంద్రబాబు ఆలోచనట. తన కళ్ళముందే కుమారుడు కూడా ముఖ్యమంత్రి అనిపించుకుంటే అదే చంద్రబాబుకు టోటల్ రాజకీయ జీవితంలో అతి పెద్ద అచీవ్ మెంట్ అంటున్నారు. దాని కోసం లాస్ట్ చాన్స్ అంటూ జనాల సింపతీని కొల్లగొట్టాలని మాస్టర్ ప్లాన్ వేస్తున్నారుట. మరి ఒక్క చాన్స్ అంటే జగన్ కి 2019 ఎన్నికల్లో అవకాశం ఇచ్చిన ఏపీ జనం లాస్ట్ చాన్స్, మీ చంద్రబాబు మళ్లీ ఎపుడూ ఇలా వచ్చి ఓట్లు అడగడు అంటూ 2024లో సెంటిమెంట్ డైలాగులు కురిపిస్తే జనాలు పడతారా. ఓట్ల వర్షం కురిపిస్తారా. ఏమో చెప్పలేం. సెంటిమెంట్ కి వర్కౌట్ కాని ఇష్యూస్ లేవు. అందునా రాజకీయాల్లో అదొక పెద్ద ఆయుధం. సో. చంద్రబాబు బ్రహ్మాండమైన ప్లాన్ తో రంగంలోకి దిగబోతున్నారు. జగన్ దీనికి విరుగుడు గా ఏం చేస్తారో చూడాలి.

# హస్తినకు దూరంగా 3 పార్టీలు

విజయవాడ, జూన్ 1, (న్యూస్ పల్స్)దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో సొంత రాజకీయం ఉన్నా ఢిల్లీతో ఎవరికి వారికి బాగానే కనెక్షన్లు ఉంటాయి. తమ సొంత రాజకీయంతో పాటు జాతీయ రాజకీయాన్ని కూడా గమనిస్తూ రెంటినీ బ్యాలెన్స్ చేసుకుంటున్నారు మిగిలిన రాష్ట్రాల నాయకులు. నిన్ననే సీఎం గద్దెనెక్కిన స్టాలిన్ అపుడే మోడీ మీద జాతీయ విపక్ష పార్టీలు లేఖస్త్రం సంధిస్తే అందులో సంతకం పెట్టి తానూ ఉన్నాను అనిపించుకున్నాడు. ఇక బెంగాల్ దీదీ అయితే మొత్తం నేషనల్ పాలిటిక్స్ కి తానే కరదీపిక అంటారు. యూపీ సహా ఇతర రాష్ట్రాల వారు ఢిల్లీని తలవకుండా ఉండలేరు. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో చూసుకుంటే సీనియర్ నేతగా టీడీపీ అధినేత చంద్రబాబుని చెప్పుకోవాలి. ఆయన జాతీయ స్థాయిలో అనేక ఫ్రంట్లు కట్టిన అనుభవశాలి. అంతదాకా ఎందుకు 2019 ఎన్నికలకు ముందు కూడా కాలికి బలపం కట్టుకుని ఆయన అన్ని రాష్ట్రాలు తిరిగారు. అటువంటి చంద్రబాబు ఇపుడు ఢిల్లీ వైపు కన్నెత్తి చూడడంలేదు. నిజానికి ఇపుడు సరైన అవకాశం ఉంది. మోడీ పట్ల నానాటికీ వ్యతిరేకత పెరుగుతోంది కానీ పిల్లి మెడలో గంట కట్టే వారు లేకుండా పోయారు. చంద్రబాబు ఈ టైమ్ లో అన్ని చోట్లకూ తిరిగి అందరికీ కలిపితే మోడీకి యాంటీగా బ్రహ్మాండమైన ఫ్రంట్ వంటకం తయారవుతుంది. కానీ చంద్రబాబు నో ఢిల్లీ పాలిటిక్స్ అంటున్నారు. ముందు ఏపీలో జగన్ని దించితే అదే పదివేలు అని భావిస్తున్నారు. ఇక ఏపీలో సీఎం గా ఉన్న జగన్ తనదైన పాలనతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. పైగా అత్యంత ప్రజాదరణ కలిగిన సీఎం గా కూడా పేరు పొందారు. కానీ జగన్ కి జాతీయ రాజకీయాల మీద పెద్దగా ఆసక్తి లేదు. అదే సమయంలో ఆయన విపక్ష శిబిరం వైపు తొంగి చూడడంలేదు. అలాగని బీజేపీ తోనే ఉండిపోతారా అంటే అదీ పెద్ద డౌటే. అప్పటి సంగతి అపుడే తేల్చుకుందామన్నది జగన్ నైజం. ఇక ముఖ్యమంత్రిగా కూడా ఆయన ఢిల్లీ వెళ్లే పనులు పెద్దగా పెట్టుకోవడంలేదు. ఆ మధ్యన వరసపెట్టి హస్తిన టూర్లు కొట్టిన జగన్ ఇపుడు తాడేపల్లి ఇల్లు దాటడంలేదు. ఇక బీజేపీ వంటి బలమైన జాతీయ పార్టీతో పొత్తు పెట్టుకున్న పవన్ కళ్యాణ్ కి ఇపుడు ఢిల్లీతో పని లేదని అంటున్నారు.

# టీడీపీలోకి రఘురామరాజు



విజయవాడ, జూన్ 1, (న్యూస్ పల్స్)వైసీపీ ఎంపీ రఘురామకృష్ణంరాజు కు దారి దొరికింది. ఆయన తనకు అండగా నిలిచిన టీడీపీ వైపు వెళ్లాలని యోచిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ టీడీపీ నుంచి పోటీ చేసి తానేంటో చూపిస్తానని సన్నిహితుల వద్ద రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అప్పటివరకూ వైసీపీలోనే ఉండి ఆ పార్టీని ఇబ్బంది పెట్టే కార్యక్రమాలే నిర్వహించాలన్నది రఘురామకృష్ణంరాజు ఆలోచనగా ఉంది. తనను అక్రమంగా అరెస్ట్ చేయడంతో ఆయన రానున్న కాలంలో మరింత రెచ్చిపోతున్నారని తెలిసింది. రఘురామకృష్ణంరాజు ఇప్పటివరకూ బీజేపీకి ఒకింత మద్దతుగా ఉన్నారు ఆయన ఆలోచన కూడా బీజేపీ వైపే ఉంది. బీజేపీ అయితే తన వ్యాపారాలకు కూడా ఇబ్బంది ఉండదని భావించారు. తనపై నమోదయిన సీబీఐ కేసులతో బీజేపీతో ఉంటేనే మేలని రఘురామ కృష్ణంరాజు అనుకున్నారు. అందుకే ఆయన ఢిల్లీలోని బీజేపీ పెద్దలతో టచ్ లో ఉంటూ వచ్చారు. తనకు ప్రాణహాని ఉంది వై కేటగిరి భద్రతను తెప్పించుకున్నారు. కానీ ఇటీవల తనను అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు టీడీపీ స్పందించిన తీరుపట్ల రఘురామకృష్ణంరాజు ఫిదా అయ్యారని తెలిసింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నుంచి కిందిస్థాయి నేతల వరకూ రఘురామకృష్ణంరాజు అరెస్ట్ ను ఖండించారు. ఆయనకు న్యాయవాదులను వెంటనే సమకూర్చి పెట్టింది కూడా టీడీపీయే నంటారు. ఆయనకు న్యాయపరంగా అన్ని రకాల సహాయ సహకారాలను టీడీపీ అందించింది. ఇదే సమయంలో బీజేపీ మాత్రం రఘురామకృష్ణంరాజు అరెస్ట్ పై పెద్దగా స్పందించలేదు. ఒక్క టీడీపీయే తన వెంట నిలిచిందని రఘురామకృష్ణంరాజు సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. దీంతో ఆయన టీడీపీలోనే తన రాజకీయ భవిష్యత్ ను చూసుకోవాలని రఘురామకృష్ణంరాజు భావిస్తున్నారు. జగన్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో నర్సాపురం నుంచి చెక్ పెట్టాలంటే తానే టీడీపీ నుంచి బరిలోకి దిగాలని రఘురామకృష్ణంరాజు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఇప్పటి వరకూ వెనక నుంచి టీడీపీ మద్దతుదారుగా ఉన్న రఘురామకృష్ణంరాజు రానున్న కాలంలో పార్టీ సభ్యుడిగా మారే అవకాశముంది.

# మళ్లీ పెరిగిన సిమెంట్

కర్నూలు జూన్ 1, (న్యూస్ పల్స్) సిమెంటు ధరలు మంట పుట్టిస్తున్నాయి. ఓ వైపు కరోనాతో ఉత్పత్తి ఆగిపోవడమే కారణమన్న వాదన ఉంది. పెరిగిన ధరలు ఎండలను మించి నిర్మాణ రంగంపై భారాన్ని మోపుతున్నాయి. సిమెంటు కంపెనీలతో చర్చలు జరిపి ధరలు తగ్గించాలని హెచ్చరించినా స్వల్ప స్థాయిలో మినహా పెద్దగా ధరలు తగ్గలేదు. దీంతో నిర్మాణ రంగం కుదేలవుతుంది. ఎన్టిఆర్ పక్కా గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు ఆర్థికంగా అధిక భారమవుతుంది. భవన నిర్మాణ రంగంలో సిమెంటు కీలకం.



సిమెంటు ధరల పై ఆధారపడి కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. సిమెంటు ధరలు నానాటికి పెరుగుతుండడంతో భవన నిర్మాణ దారులపై మోయలేని భారం పడుతుంది. సిమెంటు ధరలు అధికంగా ఉండడంతో నిర్మాణ దారులు పనులు ప్రారంభించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. వారం రోజుల క్రితం వరకు 53 సూపర్ గ్రేడ్ సిమెంటు వివిధ కంపెనీల ధరలు 50 కిలోల బ్యాగు గరిష్టంగా 385 రూపాయలు వరకు ఉన్నాయి. కొన్ని రోజుల నుండి ఈ ధరల్లో రూ.10 నుండి 20 వరకు తగ్గి రూ.320 నుండి 335 వరకు ఉన్నాయి. కంపెనీ బ్రాండ్లకు అనుగుణంగా ఈ ధరలు ఉంటాయి. ధరలతో పాటు రవాణా వ్యయం పెరిగింది. నిర్మాణాలు ప్రారంభించేవారు ఈ ధరలను చూసి వెనుకంజ వేసే పరిస్థితి నెలకొంది. సిమెంటు ధర పై ప్రభుత్వం నియంత్రణ లేకుండా ఇష్టారీతిగా పెంచడం పై సామాన్యుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది. తక్షణమే సిమెంటు ధరలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సిమెంటు ధరలు పెరగడంతో నిర్మాణ రంగం తాత్కాలికంగా నిలిపివేస్తున్నారు. దీంతో ఈ ప్రభావం భవన నిర్మాణ కార్మికుల పై పడుతుంది.

### ఏడవ రోజు ప్రవేటు స్కూలు టీచర్లకు, అర్చకులకు,పాస్టర్లకు నిత్యావసర సరుకులు పంపిణీ

గుంటూరు స్థానిక బ్రాడీపేట 4/9లోని "బ్రాహ్మణ చైతన్య వేదిక" రాష్ట్ర కార్యాలయంలో 1-6-21 మంగళవారం ఉదయం బ్రాడిపేట, కాకని, కృష్ణ నగర్ ప్రాంతాల్లోని ప్రవేట్ దేవాలయాలలో పనిచేసే "బ్రాహ్మణ అర్చకులకు.... మరియు నగరంపాలెం,కన్నవారితోట చర్చి లలో పనిచేస్తున్న "పాస్టర్లకు,ఫాదర్లకు" మరియు ప్రవేటు స్కూళ్లల్లో పనిచేసే టీచర్లకు రాష్ట్ర కార్యాలయంలో నిత్యావసర సరుకులను బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సిరిపురపు వేంకట శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో "దాలిపర్తి నైమిష" సహకారంతో హిందూ, ముస్లిం,క్రిస్టియన్ ప్రార్ధనాలయాలలో పనిచేస్తున్న కుటుంబాలకు, ప్రవేట్ టీచర్లకు అందచేశారు. ఈ సందర్భంగా శిరిపురపు శ్రీధర్ మాట్లాడుతూ గుంటూరు నగరం మరియు పరిసర ప్రాంతాల్లో కరోనా వైరస్ కర్ఫ్యూ నేపథ్యంలో పేద,మధ్యతరగతి బ్రాహ్మణ,క్రిస్టియన్, ముస్లిం ప్రార్ధనాలయాలలో పనిచేస్తున్న కుటుంబాలు ఆర్ధికముగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారితో పాటు ప్రవేట్ స్కూళ్లలో పనిచేసే టీచర్లకు స్కూల్స్ తీయక యాజమాన్యాలు జీతాలు ఇవ్వక బాగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో టీచర్లకు ఈ నిత్యావసర సరుకులను అందజేస్తున్నట్లు తెలితజేశారు. ఆకలికి కులం,మతం,ప్రాంత భేదాలు ఉండవని, ఈ కరోనా కారణంగా ప్రజలు గుడి,చర్చ్ ,మసీదులకు వెళ్లటం లేదని, భక్తులిచ్చే కానుకల వల్ల వారి కుటుంబాలకు జీవనోపాధి సాగేదని ఇప్పుడు హిందు,ముస్లిం, క్రిస్టియన్ మతాలకు చెందిన ప్రీస్ట్ లు అనేక ఆర్ధిక ఇబ్బందులు పడుతున్న నేపద్యంలో వారికి 3 వారాలకు సరిపోయే నిత్యావసర వస్తువుల్ని బ్రాహ్మణ చైతన్య వేదిక ద్వారా కర్ఫ్యూ సడలించే వరకు ఈ సహకారం ప్రతిరోజు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాలిపర్తి శారదా, వడ్లమూడి రాజ, వడ్డమాను ప్రసాదు, మతుకుమల్లి సాయి, వేములపాటి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆశతో రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, జూన్ 1, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీకి ఉన్న ఆశాకిరణాల్లో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఒకరు. రెండు సార్లు ఎంపీ అయిన రామ్మోహన్ బాగానే రాణిస్తున్నారు. చంద్రబాబు నచ్చిన మెచ్చిన నాయకుడిగా ఉంటున్నారు. బాబాయ్ అచ్చెన్నాయుడుతో ఎలా ఉన్నా రామ్మోహన్ నాయుడు అంటే లోకేష్ కూడా ఇష్టపడతారుట. ఇక చంద్రబాబు వద్ద చనువు బాగా ఉన్న నాయకులలో రామ్మోహన్ పేరుని కూడా చెబుతారు. పార్టీకి సంబంధించి ఫీడ్ బ్యాక్ ని ఇవ్వడంతో పాటు తప్పొప్పులను ఆయన ఏకంగా బాబుతోనే చర్చిస్తారు అని కూడా అంటారు.రామ్మోహన్ నాయుడు విమర్శలు చేస్తే అర్ధవంతంగా ఉంటాయని అధికార వైసీపీ కూడా ఒప్పుకుంటుంది. ఆయన ఊరకే అనాలని ఎవరినీ అనరని, విషయం ఉంటేనే నోరు చేస్తారని కూడా వైసీపీ నేతలు చెబుతారు. అలాంటి రామ్మోహన్ నాయుడు రూట్ మార్చేశారని వైసీపీలో ఇపుడు వినిపిస్తున్న మాట. అచ్చెన్నాయుడు మాదిరిగానే రామ్మోహన్ కూడా అయిన దానికీ కానిదానికీ వైసీపీ మీద విమర్శలు చేయడం ఇటీవల కాలంలో ఎక్కువైందిట. మరి ఈ యువ ఎంపీ పాతకాలం నాటి రొచ్చు రాజకీయాలను ఎందుకు అనుసరిస్తున్నారు అన్నది కూడా శ్రీకాకుళం జిల్లాలో చర్చగా ఉందిపుడు.మహానాడు లాంటి సమావేశాలు జరిగినపుడు రామ్మోహన్ నాయుడు వంటి యువ నాయకులు పార్టీకి కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేసేవారు. అలాంటిది ఈసారి మాత్రం ఏకంగా వైసీపీని దుమ్మెత్తి పోసే కార్యక్రమానికి రామ్మోహన్ తెర తీశారు. ఆయన చేసే విమర్శలు కూడా రొటీన్ గా ఉన్నాయి. ఇక తెలుగుదేశం ఈ రోజు ఈ రకమైన స్థితిలో ఉంటే మళ్లీ పూర్వ వైభవం పొందేందుకు సూచనలు కూడా చేయలేదన్న మాట వినిపిస్తోంది. రేపటి రోజులురామ్మోహన్ నాయుడు లాంటి వారివి. పార్టీని మరింతకాలం నడిపించాల్సిన యువ నాయకులే తమను తాము మభ్య పెట్టుకుంటూ అధినాయకత్వాన్ని కీర్తిస్తూ చేసే ఊకదంపుడు ఉపన్యాసాల వల్ల ఒరిగేది ఎముంటుంది అన్నదే సొంత పార్టీలో తమ్ముళ్ల ఆవేదనట.ఎటూ అచ్చెన్నాయుడికి అధినాయకత్వానికి కొంత ఎడం ఏర్పడింది. దాంతో ఈ రోజు కాకపోయినా రేపటి నాడు అయినా ఏపీ టీడీపీ అధ్యక్ష పదవికి తన పేరుని పరిశీలిస్తారేమో అన్న ఆశతో రామ్మోహన్ నాయుడు ఉన్నారని అంటున్నారు. అందువల్లనే ఆయన పార్టీ పోకడల పట్ల గతంలో అసంతృప్తిగా ఉన్నా కూడా ఇపుడు కనీసం వాటిని ప్రస్తావించలేదని గుర్తు చేస్తున్నారు. అదే విధంగా రాష్ట్ర రాజకీయాల్లో రాణించాలన్నది కూడా రామ్మోహన్ నాయుడు ఆశట. సరే ఎవరికి ఏ ఆశలు ఉన్నా కూడా పార్టీ అంటూ గట్టిగా ఉండాలి కదా అన్నదే తమ్ముళ్ల వేదనగా ఉంది మరి. టీడీపీని సరైన దారిలో నడిపించేలా కొందరు నాయకులు అయినా సలహాలు సూచనలు ఇస్తే అధినాయకత్వం తీరు మారుతుందని, లేకపోతే ఆత్మ స్తుతి పరనిందతోనే కాలం గడచిపోతుందని కూడా పార్టీలో వినిపిస్తున్న మాట. మొత్తానికి వైసీపీని విమర్శించడంలో ఇపుడు బాబాయ్ తో అబ్బాయ్ బాగానే పోటీ పడుతున్నాడనుకోవాలి.

# రాహిమాన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాలయ్య

<u>సంతోషం పట్టలేనిది ఆనందం అంతులేనిది</u>

<u>నిజంగా బాలయ్య అభిమానిగా గర్వంగా ఉంది</u>

కౌతాళం తెలుగుదేశం వీరాభిమాని, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ సంఘము అధ్యక్షులు , మైనారిటీ మండల కార్యదర్శి అబ్దుల్ రాహిమాన్ మంగళవారం జన్మదిన సందర్భంగా నందమూరి బాలకృష్ణ చరవణిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేయడంతో కుటుంబం లో సంతోష వాతావరణం నెలకొంది. కుటుంబం లో అమ్మ నాన్న లు అందారు బాగున్నారని అందరూ సంతోషంగా ఉండాలని మరి మరి తెలియ జేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినందుకు రాహిమాన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బ్లాక్ ఫంగస్ వ్యాధికి వైద్యం చేయడానికి ఆసుపత్రులలో ఓ.ఎమ్.ఎఫ్.ఎస్ డాక్టర్లను నియమించాలి

<u>యూత్ కాంగ్రెస్,</u>

కడప జూన్ 1కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పలి పుల్లయ్య మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రుల్లో బ్లాక్ ఫంగస్ రోగులకు వైద్యం చేయడానికి ప్రభుత్వం ఇ.ఎన్.టి, ఆప్తమాలజీ, జనరల్ మెడిసిన్ డాక్టర్ల సేవలను వినియోగించుకుంటుంది. అలా కాకుండా బ్లాక్ ఫంగస్ వ్యాధికి పూర్తి స్థాయిలో వైద్యం చేయాలంటేఓరల్ అండ్ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్ కచ్చితంగా కావాలన్నారు. ఎందుకంటే బ్లాక్ ఫంగస్ అనేది ముక్కు నుండి దవడ ఎముకకు అక్కడి నుండి కంటికి పాకుతుందన్నారు.మ్యాగ్జిలరీలో ఏర్పడిన ఫంగస్ను పూర్తిగా తొలగించే సామర్థ్యం ఒక ఓరల్అండ్ మ్యాక్సిల్లో ఫేషియల్ సర్జన్కు మాత్రమే ఉంటుందన్నారు. కావున బ్లాక్ ఫంగస్కు పూర్తి స్థాయిలో వైద్యం చేయడానికి ఓ.ఎమ్.ఎఫ్.ఎస్. డాక్టర్లను నియమించాలన్నారు. ప్రభుత్వం వెంటనే జిల్లాకు కనీసం ఇద్దరినైనా ఓ.ఎమ్.ఎఫ్.ఎస్ డాక్టర్లను నియమించి ప్రజలను బ్లాక్ ఫంగస్ నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర మహిళ అధ్యక్షురాలు లావణ్య పాల్గొన్నారు.

# అప్పన్న ప్రసాద విక్రయాలు ప్రారంభం

విశాఖపట్నం విశాఖ సింహాచలం అప్పన్న స్వామి పవిత్రమైన ప్రసాద విక్రయాలు ప్రారంభ మయ్యాయి.సింహాచలం శ్రీ వరాహల క్ష్మీనృసింహస్వామి దేవాలయంలో లడ్డూ ప్రసాదం విక్రయాలను అధికా రులు కరోన నిబంధనలు పాటిస్తూ భక్తులకు అందించారు. కోవిడ్-19 వల్ల కొన్ని రోజులుగా ప్రసాదం, లడ్డూల విక్రయం నిలిపివేసిన అధికారులు, కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా వాటిని తయారు చేసి క్యూ లైన్లలో జాగ్రత్తలు పాటిస్తూ ఆలయం తెరిచి ఉన్న సమయంలో వాటిని భక్తులకు అందుబాటులో ఉంచారు.సింహాద్రి అప్పన్న ప్రసాదాన్ని ఎంతో పవిత్రంగా భక్తులు భావిస్తుంటారు. అలాంటిది కోవిడ్ వల్ల దానికి నోచుకోలేకపో తున్నామని పలువురు భక్తుల విజ్ఞప్తి మేరకు అధికారులు లడ్డూ ప్రసాదాల విక్రయాలు నిర్వహించేలా అధికారులు నిర్ణయించారు. ప్రసాద విక్రయ కౌంటర్ల దగ్గరకు మాస్క్ లేనివారికి ఎట్టి పరిస్థి తుల్లోనూ అనుమతించడం లేదు. ప్రసాదం కోసం వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు పాటించాలని అధికారు లు సూచించారు.

# కరోనాతో కుటుంబాలు అతలాకుతలం




హైదరాబాద్, జూన్ 1, (న్యూస్ పల్స్)కరోనా దెబ్బకు రాష్ట్రంలోని అనేక కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. సంపాదించే ఇంటి పెద్దను కోల్పోయిన కొన్ని వేల కుటుంబాల భవిష్యత్?ప్రశ్నార్థకంగా మారింది. ప్రాణనష్టంతోపాటు ఆయా కుటుంబాలు ఆర్థికంగానూ చితికిపోతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి ఫ్యామిలీలు ఇప్పుడప్పుడే కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఒకే కుటుంబంలో తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన పిల్లల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. స్టేట్?వైడ్?ఇలా అనాథలుగా మారిన పిల్లలు వందల్లో ఉన్నప్పటికీ వీరి విషయంలో కేసీఆర్?సర్కారు ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కొవిడ్? కారణంగా తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 వరకు ఉన్నారు. కొన్ని కుటుంబాల్లో తల్లి లేదా తండ్రి గతంలో వివిధ కారణాల వల్ల చనిపోయి, ఇప్పుడు మరొకరు కొవిడ్?తో మరణించడం వల్ల కూడా కొందరు పిల్లలు అనాథలయ్యారు. ఇలాంటి పిల్లల్లో చాలామంది అమ్మమ్మ, నానమ్మ ఇండ్లల్లో, బంధువుల ఇండ్లలో తలదాచుకున్నారు. ఈక్రమంలో అనాథ పిల్లల భవిష్యత్? కోసం కేంద్ర సర్కారు తాజాగా పీఎం కేర్స్?నుంచి రూ.10 లక్షల కార్పస్ ఫండ్ అందజేయాలని నిర్ణయించింది. వారికి18 ఏండ్లు నిండినప్పటి నుంచి ఐదేళ్లపాటు నెలవారీ స్టైఫండ్, 23 ఏళ్లు నిండాక రూ.10 లక్షలు పీఎం -కేర్స్ నుంచి అందుతాయి. అనాథలను ఆదుకునే విషయంలో మన పొరుగున ఉన్న ఏపీ, తమిళనాడు ప్రభుత్వాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. వీరికి ఏపీ ప్రభుత్వం రూ.10 లక్షలు ఫిక్స్ డ్?డిపాజిట్?చేస్తోంది. పిల్లలకు 25 సంవత్సరాలు వచ్చేదాక డిపాజిట్?పై నెలనెలా 5 నుంచి 6 శాతం వడ్డీ అంటే కనీసం రూ.4 వేల నుంచి రూ.5వేల వరకు వచ్చే అవకాశం ఉంది. తమిళనాడు? సర్కారు, అనాథ పిల్లలకు రూ.5లక్షలు, తల్లిదండ్రుల్లో ఒకరిని కోల్పోయిన చిన్నారులకు రూ.3 లక్షల ఫిక్స్?డ్?డిపాజిట్?చేస్తోంది. చిన్నారుల సంరక్షణ, చదువు బాధ్యతలను ప్రభుత్వమే చూసుకుంటుందని సీఎం స్టాలిన్?ప్రకటించారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఇలాంటి అనాథ చిన్నారుల భవిష్యత్?గురించి ఆలోచించిన పాపాన పోలేదు. కేవలం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో హెల్ప్?లైన్? ఏర్పాటుచేసి కుటుంబసభ్యులు చేరదీయని చిన్నారులను జిల్లాకేంద్రాల్లోని ట్రాన్సిట్?హోమ్స్?కు తరలించి చేతులు దులుపుకొంటున్నారు.ఇవి నిజానికి కొవిడ్? సోకిన కుటుంబాల్లోని చిన్నారులను సంరక్షించేందుకు ఏర్పాటుచేసిన సెంటర్లు. ఆ తర్వాత చిన్నారుల పరిస్థితి ఏంటనేది రాష్ట్ర ప్రభుత్వానికే స్పష్టత లేదు. ఈ ట్రాన్సిట్?హోమ్స్?కోసం ఏర్పాటు చేసిన టోల్?ఫ్రీ నంబర్లకు అనాథల నుంచి 250 కి పైగా కాల్స్? వచ్చాయని స్త్రీ, శిశుసంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పీఎం కేర్స్?కార్పస్?ఫండ్?అమలు కోసమైనా కేసీఆర్? సర్కారు తల్లిదండ్రులను కోల్పోయిన అనాథల గుర్తింపు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరం ఉంది.

# ఇమ్యూనిటీ ఏడాది పాటు

హైదరాబాద్, జూన్ 1, (న్యూస్ పల్స్)కరోనా సోకి తగ్గాక మనలో ఇమ్యూనిటీ ఏర్పడుతుంది. ఈ ఇమ్యూనిటీ రెండు, మూడు నెలలు ఉండొచ్చని కొందరు.. ఆరు నెలల వరకూ ఉంటుందని మరికొందరు అంచనా వేస్తూ వచ్చారు. ఇలాంటి సమయంలో తాజా పరిశోధనలు శుభవార్త చెప్తున్నాయి. కరోనా సోకి తగ్గినవారిలో ఏడాది వరకు ఇమ్యూనిటీ ఉంటుందని, వ్యాక్సిన్ వేసుకుంటే ఇంకొంత ప్రయోజనమని స్పష్టం చేస్తున్నాయి. కరోనా వైరస్ సోకి కోలుకున్న వారిపై ఇటీవల రాక్ఫెల్లర్ యూనివర్సిటీ, మరికొందరు శాస్త్రవేత్తలు వేర్వేరుగా పలు పరిశోధనలు నిర్వహించారు. కరోనా వైరస్ ఇన్ఫెక్షన్ మనుషుల్లోని బోన్ మ్యారో (ఎముక మజ్జ) ప్లాస్మాను ప్రేరేపిస్తోందని శాస్త్రవేత్తలు గుర్తించారు. దీనితో కరోనా సోకి తగ్గినవారిలో ఇమ్యూనిటీ ఏడాదికిపైగా ఉంటుందని పేర్కొన్నారు. వ్యాక్సిన్ వేయించుకుంటే మరిం త ఎక్కువ కాలం ఇమ్యూనిటీ కొనసాగుతుందని తెలిపారు. ఒక పరిశోధన ప్రకారం.. శరీరంలో కరోనా అంతమైపోయాక కూడా బోన్ మ్యారోలోని కణాలు కరోనాకు సంబంధించిన అంశాలను గుర్తుపెట్టుకుంటాయి. మళ్లీ అవసరమైనప్పుడు వెంటనే కరోనా యాంటీ బాడీలను ఉత్పత్తి చేసి, రక్తంలోకి వదులుతాయి. ?'మెమరీ బీ' కణాలు నిరంతరం తమ దగ్గరి డేటాను అప్డేట్ చేసుకుంటూనే, మరింత సమర్థవంతంగా మారుతుంటాయని మరో పరిశోధనలో గుర్తించారు. ఇన్ఫెక్షన్ సోకినప్పటి నుంచి కనీసం 12 నెలల వరకు ఇది కొనసాగుతుందని.. ఆలోగా వైరస్ మళ్లీ సోకితే వెంటనే గుర్తించి, అడ్డుకునేలా రోగనిరోధక శక్తిని ప్రేరేపిస్తాయని తేల్చారు. ఇమ్యూనిటీకి సంబంధించి.. కరోనా వైరస్ సోకిన 77 మందిపై పరిశోధనలు చేశారు. వారి రోగ నిరోధక వ్యవస్థలో వచ్చిన మార్పులు, కరోనా యాంటీబాడీలు, మెమరీ బీ కణాలను.. 3 నెలలకోసారి చొప్పున 5 సార్లు పరిశీలించారు. ఈ 77 మందిలో కరోనా వచ్చాక నాలుగు నెలలు యాంటీబాడీలు బాగానే ఉన్నాయని, తర్వాత వేగంగా తగ్గాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆపైనా తగ్గిపోతూ వచ్చాయని తేల్చారు. బోన్ మ్యారోలోని మెమరీ బీ కణాలు మాత్రం యథాతథంగా ఉన్నట్టు గుర్తించారు. మెమరీ బీ కణాలకు సంబంధించి శాస్త్రవేత్తలు మరో పరిశోధన చేశారు. కరోనా వచ్చి తగ్గిన 19 మంది బోన్మ్యారో నుంచి కణజాలాన్ని పరిశీలించారు. వారికి కరోనా ఇన్ఫెక్షన్ సోకిననాటి నుంచి ఏడు నెలల తర్వాత కూడా.. 15 మంది బోన్మ్యారోలో మెమరీ బీ కణాలను గుర్తించారు. మిగతా నలుగురిలో ఆ కణాలు లేవు. ?కరోనా సోకి తగ్గిన సుమారు 75 శాతం మందిలో మెమరీ బీ కణాలు మరికొంత కాలం ఉంటున్నాయని.. మరికొందరిలో చాలా తక్కువగాగానీ, మొత్తంగా లేకపోవడం గానీ ఉంటోందని శాస్త్రవేత్తలు తెలిపారు. మెమరీ బీ కణాలు, యాంటీబాడీలు కొత్త వేరియంట్లను ఎదుర్కొంటాయా అన్న దానిపై శాస్త్రవేత్తలు విడిగా పరిశోధన చేశారు. కోవిడ్ నుంచి కోలుకున్న 63 మంది నుంచి నెలకోసారి రక్తం శాంపిల్స్ తీసుకున్నారు. వారిలో యాంటీబాడీలు, మెమరీ బీ కణాలు ఏ విధంగా మారుతున్నాయని పరీక్షించారు. కోవిడ్ తగ్గిన తర్వాత 6?12 నెలల మధ్య

యాంటీబాడీల్లో ఏ మార్పు జరగలేదని గుర్తించారు. ఇదే సమయంలో మెమరీ బీ కణాల్లో మాత్రం ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతూ వచ్చాయని, పరిస్థితికి అనుగుణంగా అప్డేట్ అవుతున్నాయని తేల్చారు. మెమరీ బీ కణాలు అప్డేట్ అయ్యాక అవి ఉత్పత్తి చేసిన యాంటీబాడీలు సమర్థవంతంగా ఉంటున్నాయని, చాలా రకాల కరోనా వేరియంట్లను ఎదుర్కోగలుగుతున్నాయని గుర్తించారు. కరోనా ఇన్ఫెక్షన్ సోకిన ఏడాది తర్వాత పరిశీలిస్తే.. వ్యాక్సిన్ వేసుకున్న పరిస్థితులను బట్టి ఇమ్యూనిటీ వేర్వేరుగా ఉంటోందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. అసలు వ్యాక్సిన్ వేసుకోని వారిలో.. ఇన్ఫెక్షన్ సోకిన ఏడాది తర్వాత కూడా స్వల్పంగా ఇమ్యూనిటీ ఉంటోంది. కొత్త వేరియంట్లు సోకితే ఎదుర్కొనే సామర్థ్యం మరికాస్త తక్కువగా కనిపిస్తోంది. కోవిడ్ సోకి తగ్గిపోయిన తర్వాత వ్యాక్సిన్ వేసుకున్న వారిలో ఇమ్యూనిటీ ఎక్కువగా ఉంటోంది. వారికి కొత్త వేరియంట్లు సోకినా కూడా సమర్థవంతంగా ఎదుర్కోగలిగే శక్తి సమకూరుతోంది. వీరికి బూస్టర్ డోసుల అవసరం ఉండకపోవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఒక్కసారికూడా కోవిడ్ ఇన్ఫెక్షన్ సోకనివారిలో.. కరోనాను ఎదుర్కొనే మెమరీ బీ కణాలు, యాంటీబాడీలు ఉండవని, వారికి వ్యాక్సిన్ వేసుకున్నా పూర్తి ఇమ్యూనిటీ సమకూరే అవకాశం తక్కు వని శాస్త్రవేత్తలు అంటున్నారు. వీరికి వ్యాక్సిన్ బూస్టర్ డోసు అవసరం పడొచ్చని చెప్తున్నారు.

# కరోనా నియంత్రణకు డాక్టర్లతో పాటు దైవానుగ్రహం కూడా తోడు కావాలి

<u>గీతా ప్రబోధకులు ఎస్.కె నజీర్ గురూజీ</u>

నెల్లూరు ప్రపంచవ్యాప్తంగా కరోనాను నివారించేందుకు డాక్టర్లతో పాటు దైవానుగ్రహం కూడా అవసరమని గీతప్రబోధకులు ఎస్కె నజీర్ భాషా గురూజీ అన్నారు .మంగళవారం నెల్లూరు శివగిరి కాలనీలోని శ్రీ సత్యసాయి రాజ యోగా ధ్యాన మందిరం లో జరిగిన సామూహిక ప్రార్థనల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతికి, కరోనా నివారణకు సామూహిక ప్రార్థనలు ఎంతో అవసరమని అన్నారు .దైవశక్తితో ఏదైనా జయించవచ్చని , ధైర్యం ,భక్తి కలిగినపుడు కరోనానుంచి విముక్తి లభిస్తుందన్నారు . కరోనా ఇప్పుడే తగ్గేదికాదన్నారు .మానసిక శాంతి, దైవ భక్తి తో ఎలాంటి జబ్బునైనా నివారించవచ్చు అని ఆయన పేర్కొన్నారు . .ప్రపంచానికి దశాదిశా తెలియజెప్పే మహత్తర గ్రంథం భగవద్గీత అని ఆయన కొనియాడారు .5000సంవత్సరాల క్రితం శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత నేడు ప్రపంచంలోని ఎన్నో దేశాలకు మార్గదర్శి అని అన్నారు . ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్ మాట్లాడుతూ డాక్టర్లు కరోనా బాధితులకు వైద్యం చేస్తున్నారని, దేవాలయాల్లో, మసీదుల్లో ,చర్చిల్లో కూడా ప్రార్థనలు నిర్వహించి ,కరొన బారిన పడిన వారికి ధైర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .హిందూ, ముస్లిం, క్రైస్తవ దేవతలను స్మరిస్తూ సామూహిక ప్రార్థనలు నిర్వహించారు .చనిపోయినవారికి సంతాపం తెలియజేస్తూ ,కరోనా తో బాధపడుతున్న వారు త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జి హెచ్ లో 18 రోజులుగా జనసేన ఆధ్వర్యంలో అన్నదానం

నెల్లూరు జిల్లా జనసేన ఆధ్వర్యంలో గత పది రోజులుగా జీజీహెచ్లో రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా జనసేన నాయకులు గునుకుల కిషోర్ మాట్లాడుతూ 18వ రోజు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ మనుక్రాంత్ పిలుపు తో గునుకుల కిషోర్ మరియూ మిత్రులు,సన్నిహితుల సౌజన్యం తో గత 18 రోజులుగా హోమ్ ఐసోలేషన్ వారికి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 7000+మందికి ఆహారం,నిరంతరం త్రాగు నీరు అందించడం జరుగుతుందన్నారు. కరోనా వైరస్ వ్యాపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు . ప్రస్తుత పరిస్థితుల రీత్యా పనులు లేక తమ ఆరోగ్యాలు సరిలేక అనేకమంది ఆస్పత్రి పాలు కావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మానవ సేవే మాధవ సేవగా జనసేన నాయకులు పిలుపుమేరకు తమ వంతు చేయూతగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి విపత్కర ఆపత్కాల సమయాలలో తమ వంతు చేయూత అందించాల్సిన అవసరం ఉందని దాతలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రశాంత్ గౌడ్,కోట బాలాజీ, చిత్తూరు బాలాజీ,తదితరులు పాల్గన్నారు.

## జూన్ 19 నుంచి శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

తిరుపతి, జూన్ 1 అప్పలాయగుంటలోని శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు జూన్ 19 నుంచి 27వ తేదీ వరకు జరగనున్నాయి. కోవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో ఈ ఉత్సవాలను ఆలయ ప్రాంగణంలో ఏకాంతంగా నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా జూన్ 15న ఉదయం 8.30 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. జూన్ 18వ తేదీ సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహించనున్నారు. జూన్ 19న ఉదయం 10.45 నుంచి 11.15 గంటల మధ్య ధ్వజారోహణం జరగనుంది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఆలయ ప్రాంగణంలో తిరుచ్చి ఉత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు.జూన్ 22న సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు శ్రీవారి ఆర్జిత కల్యాణోత్సవం ఏకాంతంగా నిర్వహిస్తారు. జూన్ 27న ఉదయం 8.30 నుంచి10 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులతో పాటు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం జరగనుంది. అనంతరం ఉదయం 10 నుంచి 10.15 గంటల వరకు ఆలయ ప్రాంగణంలో ఏకాంతంగా గంగాళంలో చక్రస్నానం చేపడతారు. రాత్రి 7 నుంచి 7.30 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహించనున్నారు.

# 'ఘర్ వాపసీ'కి బిజెపి నేతల క్యూ

<u>ఖండించిన బీజేపీ నాయకత్వం</u>

కోల్‌కతా జూన్ 1 మొన్నటి బంగాల్ ఎన్నికలకు ముందు తృణమూల్ నుంచి అనేకమంది నేతలు బీజేపీ తీర్థం పుచ్చుకోవడం సంచలనం కలిగించింది. ఇక తృణమూల్ పని అయిపోయినట్టే అనుకున్నారు. మమత దీదీ రిటైర్ మెంట్ తప్పదని కొందరు జోస్యాలు కూడా చెప్పారు. కానీ మూడోవిడత దిగ్విజయంగా నిలిచి చరిత్ర తిరగరాశారు దీదీ. ఇప్పుడు వెనుకకు వలసలు మొదలయ్యాయి. ఫిరాయింపుదారులు మరోసారి ప్లేటు ఫిరాయించి దీదీ నువ్వే దిక్కని అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే సోనాలీ గుహా తృణమూల్ వదిలిపెట్టిన తర్వాత నీటిలోంచి బైటపడ్డ చేపలా ఉందని బేలగా మాట్లాడుతున్నారు. ఫుట్‌బాల్ క్రీడాకారుడు-రాజకీయ నేత అయిన దీపేందు బిశ్వాస్ మరోసారి తృణమూల్ జెండా పట్టుకుంటానని దీదీకి లేఖ రాశారు. సరళా ముర్మి, అమల్ ఆచార్య వంటి ఇతరులు కూడా మళ్లీ పుట్టింటికి వస్తామని సూచనలిస్తున్నారు. మాజీ మంత్రి రాజీబ్ బెనర్జీ కూడా ఇదే బాటలో ఉన్నట్టు తెలుస్తున్నది. నేతలు మాత్రమే కాదు, ఏడెనిమిది మంది సిట్టింగ్ బీజేపీ ఎమ్మెల్యేలు, ముగ్గురు-నలుగురు ఎంపీలు తృణమూల్‌లో తిరిగి చేరడంపై ఆసక్తి చూపుతున్నారని తృణమూల్ అధికార ప్రతినిధి కుణాల్ ఘోష్ మీడియాకు చెప్పారు. అయితే పార్టీకోసం కష్టపడి పనిచేసి విజయం సాధించిన కార్యకర్తల మనోభావాలు కూడా దృష్టిలో ఉంచుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. అందరికన్నా ముందు పార్టీని వదిలి బీజేపీలో చేరిన ముకుల్ రాయ్ కూడా వెనుకకు రావాలని చూస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలను బీజేపీ నాయకత్వం ఖండించింది.

# కాకాణితో ఆనందయ్య భేటీ

<u>మందు పంపిణీపై చర్చలు</u>

నెల్లూరు ఆనందయ్య ఆయుర్వేద మందు కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మందు తయారీ, పంపిణీ విషయమై సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి మంగళవారం ఆనందయ్య ఆయన నివాసంలో చర్చలు జరిపారు. తొలుత ఆనందయ్య మందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై కాకాని కి ధన్యవాదాలు తెలియజేశారు. తన మందు తయారీ కి ప్రభుత్వ అనుమతులు లభించడంతో అనేకమంది కృష్ణపట్నం గ్రామానికి రాకపోకలు జరుపుతున్నారని, వారందరికీ మందు తయారు చేసి ఇచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన మందు తయారీ ఈ విషయంలో వాలంటీర్లుగా సహకారం అందించేందుకు అనేక మంది యువత ముందుకు వస్తున్నారని, వారందరితో పాటు తమ శిష్య బృందం సహాయంతో మందు తయారీ వేగవంతం చేసేందుకు తమ వంతు ప్రయత్నిస్తామన్నారు. ఆయన వెంట ఆయన శిష్య బృందం కూడా ఎమ్మెల్యే కాకాని నివాసంలో ఆయన్ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

## లంకెలపాలెం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై లారీని ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాఖపట్నం జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ నుండి లంకెలపాలెం జంక్షన్ కు వెళ్లే ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై మంగళవారం ఉదయం ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహన చోదకుడు ఢీకొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: లంకెల పాలెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నివాసముంటున్న శ్రీకాకుళానికి చెందిన బి అశోక్ (24) అనే వ్యక్తి మంగళవారం ఉదయం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ముందు ఉన్న వాహనాన్ని తప్పించబోయి అప్పటికే ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పరవాడ ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి చికిత్స నిమిత్తం క్షతగాత్రుడు నీ కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్సకు సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో స్థానిక యువకులు అశోక్ పరిస్థితిని చూసి విరాళాల ద్వారా సుమారు లక్ష పదివేల రూపాయలు సేకరించారు. ఇంకా దాతలు ఎవరైనా సహాయం చేయాలని తోటి యువకులు కోరుతున్నారు. కేసును పరవాడ పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 2 కోట్ల రూపాయలు రోడ్డు ఇదేనా!

విశాఖపట్నం పరవాడ నుండి తానం మీదగా తాడి హైవే రోడ్డు వరకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం లో భాగంగా తారు రోడ్డు వేసేందుకు సుమారు రెండు కోట్లు మంజూరు అయ్యాయి. గత సంవత్సరం 9వ నెల లో ప్రారంభించారు. మూడు నెలల నుంచి పరవాడ నుంచి తానం వరకు వెళ్లే రహదారి మొత్తం పెద్దపెద్ద రాళ్లు, పిక్కలు లేచి అటుగా వెళ్లే ద్విచక్ర వాహన చోదకులు పలు ప్రమాదాలకు గురై క్షతగాత్రులు అవుతున్నారని అలాగే కార్లు, సైకిల్ యొక్క టైర్లు పంచర్లు అవుతున్నాయని, దుమ్ము ధూళి లేచి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని పలువురు వాపోతున్నారు. అంతే కాకుండా ఈ రహదారి గుండా ఫార్మాసిటీ పరిశ్రమలకు కార్మికులు నిత్యం ఇదే రహదారి గుండా ప్రయాణిస్తున్నారని వారు పలు ప్రమాదాల బారినపడి అనేక మంది క్షతగాత్రులు అయినట్లు తెలిసింది. సంబంధించిన అధికారులతో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఏవేవో సాకులు చెప్తున్నారు తప్ప ఈ రోడ్డుకు మాత్రం మోక్షం కలగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# ఉప్పర్లపల్లె గ్రామంలో వైస్సార్ సుజల స్రవంతి పథకం ప్రారంభం

తుగ్గలి ( విభారె) ఉప్పర్లపల్లె లో వైఎస్ఆర్ సుజల స్రవంతి పథకం ను సర్పంచ్ కె.ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఐ.టి సెక్రెటరీ మరియు ఉప్పర్లపల్లె పంచాయతీ గౌరవ సలహాదారులు కె.సురేంద్రనాథ్ రెడ్డి ఉప్పర్లపల్లె ఉప సర్పంచ్ రామాంజనేయులు మరియు ఆర్. బీమా నాయక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా కుల మత భేదం లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా ప్రతి గ్రామ పంచాయతీలో స్వచ్ఛమైన మినరల్ వాటర్ ను అందించాలని కృషిలో భాగంగా నాలుగు రూపాయలకే 20 లీటర్ల నీళ్లు ప్రతి గ్రామంలో అందించాలని అందులో భాగంగా ఉప్పర్ల పల్లె లో మదర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో పూర్తి చేయకుండా అసంపూర్తిగా ఉన్న దాన్ని మన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మండలం లో అందరికీ మినరల్ వాటర్ అందించాలని కృషి చేయడం జరిగింది.అందుకు ఎమ్మెల్యే కు తుగ్గలి మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని కొనియాడారు.అలాగే వారం రోజుల లోపల మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో వాటర్ ప్లాంట్లకు నీటి సప్లై అందిస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు నాయక్,విఆర్ఎ మండల అధ్యక్షుడు తలారి రమేష్ మరియు వైసిపి నాయకులు రాజు,రాకేష్ రెడ్డి, లక్ష్మీనారాయణ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు

**నియమ నిబంధనలు ఉల్లంగిస్తే జైలుకే ఎస్ ఐ మన్మథ విజయ్**

**ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి**

కౌతాళం కోవిడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ మన్మథ విజయ్, ప్రజలకు హెచ్చరించారు. మంగళవారం బిస్మిల్లా సర్కిల్, మరియు చుట్టుపక్కల గ్రామాలలో ఆయన పర్యటించారు. మధ్యాహ్నం పన్నెండు గంటల నుంచి వ్యాపార దుకాణాలను మూసివేయించారు.మెడికల్ దుకాణాలు మినహా మిగిలిన అన్ని రకాల దుకాణాలను మూసివేయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు ప్రజలు నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు బయటకు వచ్చేటప్పుడు మాస్క్ లు ధరించి, భౌతిక దూరం పాటించాలని సూచించారు. పన్నెండు గంటల నుంచి మరుసటి రోజు ఉదయం ఆరు గంటల వరకు సంపూర్ణ లాక్డౌన్ అమలులో ఉంటుందని వారు తెలిపారు. లాక్డౌన్ సమయంలో 144 సెక్షన్ అమలవుతుందని, ప్రజలు ఎవరూ బయటకు రాకూడదని హెచ్చరించారు. అనవసరంగా బయటకు వచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చర్యలు ఉల్లంఘించని వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కావున ప్రజలు గుర్తుంచుకొని మాకు సహకరించి చట్టం నియమ నిబంధనలు పాటిస్తారని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మన్మథ విజయ్,నాయక్, ఉషేన్ వలి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుయా ఘటనలో భర్త మృతి

**జాబితాలో పేరు లేదని భార్య నిరసన**

తిరుపతి రుయా ఆసుపత్రిలో ఆక్సిజన్ అందకుండా మృతి చెందిన వారిలో తన భర్త వున్నా అధికారులు జాబితాలో నమోదు చేయలేదని మృతుడి భార్య నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల ఆక్సిజన్ నిల్వలు తగ్గడంతో తిరుపతి రుయా ఆసుపత్రిలో పలువురు మృత్యువాత పడ్డారు. తొలుత ప్రభుత్వం 11 మంది చనిపోయినట్లు ప్రకటించింది. అయితే వివిధ వర్గాల నుంచి నిరసన వ్యక్తం కావడంతో మృతుల సంఖ్య 23 నిర్ధారించింది. ఆ జాబితాలో పీలేరు మండలానికి చెందిన రమణాచారి పేరు లేదు. దీనితో ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి పరిహారం అందలేదు. మృతుడి భార్య బీజేపీ నేతలతో కలసి నిరసన తెలిపారు. తన కుటుంబానికి న్యాయం చేయాలని రుయా వైద్యాధికారులకు వినతి పత్రం అందజేశారు..

## మెర్సీ కిల్లింగ్ కోసం కోర్టుకు తల్లి

**తిరుగు ప్రయాణంలో కొడుకు మృతి**

చిత్తూరుచిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలంలో హృదయ విధారకరమైన ఘటన జరిగింది. ఒక తల్లి తమ బిడ్డను మెర్సీకిల్లింగ్ కింద చంపుకోవడానికి కోర్టు అనుమతి కోసం వచ్చింది. తమ బిడ్డ హర్షవర్ధన్ నాలుగేళ్ల క్రితం స్కూల్ లో కిందపడటంతో తలకు గాయం అయింది. ఆసుపత్రిలో చూపించిన నయం కాకపోవడం, ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో కోర్టు వద్దకు ఆ తల్లి వచ్చింది. కోర్టులో పిర్యాదు స్వీకరించడానికి ఎవ్వరూ లేకపోవడంతో వెనుతిరిగింది. పోయే దారిలో మార్గ మధ్యలో బిడ్డ హర్షవర్ధన్ (10) మృతి చెందాడు. ఆ తల్లి శోకసముద్రంలో మునిగిపోయింది.

# మీ పిల్లలకు జామపండు తినిపిస్తే ఈ ప్రయోజనాలన్నీ ఉన్నాయి చూడండి



జామకాయలో వివిధ రకాల ఖనిజాలు మరియు విటమిన్లతో సులభంగా లభించే పండు. జామ పండు యొక్క ప్రత్యేకమైన రుచి పెద్దల నుండి పిల్లల వరకు అందరికీ ఇష్టమైనది. కానీ చాలా మంది చిన్నపిల్లలు జామకాయ తినవచ్చా అనే సందేహం ఉంది. 6 నెలల వయస్సులో జన్మించిన శిశువులకు సాధారణంగా తల్లి పాలతో ఘనమైన ఆహారాన్ని అందిస్తారు. ఘనమైన ఆహారాన్ని అందిస్తారు, ఎందుకంటే ఈ వయస్సులో కేవలం తల్లి పాలివ్వడం వల్ల తగినంత ముఖ్యమైన పోషకాలు లభించవు. ఈ సమయంలో తాజా పండ్లు ఇవ్వడం చాలా మంచిది. కారణం దానిలోని రుచి మరియు పోషకాంశాలు పుష్కలంగా ఉంటాయి. జామకాయలోని విత్తనాలు జీర్ణక్రియకు హాని కలిగిస్తాయని మరియు పిల్లలు జామకాయ తినడం సురక్షితం కాదని ప్రజలు తప్పుడు అభిప్రాయంలో ఉన్నారు. అయితే, పిల్లలు కాయను తినడానికి ఇతర మార్గాలు ఉన్నాయి. జామకాయలోని పోషక విలువను పరిగణనలోకి తీసుకొని ఈ దశలను అనుసరించడం ద్వారా పిల్లలకు పండు ఇవ్వవచ్చు. ఇప్పుడు జామకాయ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను పరిశీలిద్దాం. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది గువాలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పిల్లలలో రోగనిరోధక పనితీరు, పెరుగుదల మరియు కణాల పునరుత్పత్తిలో విటమిన్ సి పాత్ర చాలా ముఖ్యం. ఒక జామకాయలో నారింజ పండు కంటే నాలుగు రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. గర్భనిరోధక మాత్రను నిలిపివేసినప్పుడు కనిపించే దుష్ప్రభావాలు..గర్భనిరోధక మాత్రను నిలిపివేసినప్పుడు కనిపించే దుష్ప్రభావాలు.. నాడీ వ్యవస్థ అభివృద్ధికి సహాయపడుతుంది నాడీ వ్యవస్థ అభివృద్ధికి సహాయపడుతుంది జామపండులోని ఫోలిక్ ఆమ్లం పిల్లలలో మెదడు మరియు వెన్నెముక సంబంధిత జనన లోపాలను నివారించడంలో సహాయపడుతుంది. ఇది పిల్లలలో నాడీ మరియు ప్రసరణ వ్యవస్థ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది. గర్భస్రావం జరిగిన తర్వాత ఆ నొప్పి, బాధ ఎలాఉంటుందో మీకు తెలుసా..గర్భస్రావం జరిగిన తర్వాత ఆ నొప్పి, బాధ ఎలాఉంటుందోమీకుతెలుసా..ఆరోగ్యకరమైనకంటి చూపును నిర్వహించడానికి సహాయపడుతుంది ఆరోగ్యకరమైన కంటి చూపును నిర్వహించడానికి సహాయపడుతుంది జామపండులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. విటమిన్ ఎ లోపం పిల్లలలో నిర్జలీకరణానికి కారణమవుతుంది. మీ నిప్పల్స్ (చనుమొనల)తో మీకు తరచుగా ఈ సమస్య ఉందా?దీన్ని ఉపయోగించండి సరిపోతుంది.!మీ నిప్పల్స్ (చనుమొనల)తో మీకు తరచుగా ఈ సమస్య ఉందా?దీన్ని ఉపయోగించండి సరిపోతుంది.! క్యాన్సర్‌ను నివారిస్తుంది క్యాన్సర్‌ను నివారిస్తుంది జామకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పిల్లలను క్యాన్సర్ ప్రమాదం నుండి నిరోధించడంలో సహాయపడతాయి. ఇది ఖీరా- ప్రేరిత అల్జీమర్స్ మరియు పార్కిన్సన్ వ్యాధులు మరియు హైప్రాక్సియా మరియు మంట వంటి ఇతర రుగ్మతల నుండి పిల్లలను నిరోధించడానికి సహాయపడుతుంది. మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది జామకాయలోని విత్తనాలలో లినోలెయిక్ మరియు ఫినోలిక్ వంటి కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి.

## ప్రేయసిని పెళ్లాడిన వెస్టిండీస్ క్రికెటర్ పూరన్

జమైకా: వెస్టిండీస్ విధ్వంసకర బ్యాట్స్‌మన్ నికోలస్ పూరన్ ఓ ఇంటివాడయ్యాడు. ఈ పంజాబ్ కింగ్స్ హిట్టర్ తన ప్రేయసి అలిస్సా మిగ్యూల్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ విషయాన్ని పూరన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. "జీసస్ ఈ నా జీవితంలో ఎన్నో సార్లు ఆశీర్వదించాడు. నా జీవితంలో నిన్ను కలిగి ఉండటం కంటే గొప్పది ఏదీ లేదు. మిస్టర్ అండ్ మిసెస్ పూరన్‌కు స్వాగతంవవ అంటూ ట్విటర్‌లో రాసుకొచ్చాడు. ఇక అలిస్సా మిగ్యూల్ కూడా తన ప్రేమను సోషల్ మీడియాలో పంచుకుంది. "అతను ఆ సమయంలో ప్రతిదీ అందంగా చేశాడు. నీవు నన్ను ప్రేమించినందుకు ప్రతిరోజు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. లవ్ యూ నికోలస్ పూరన్‌వవ అంటూ తన ప్రేమను చాటుకుంది. ఇక పీబీకేఎస్ ప్రధాన కోచ్ అనిల్ కుంబ్లే, వెస్టిండీస్ ప్రముఖ క్రికెటర్ జాసన్ హోల్డర్, కరేబియన్ వన్డే, టీ-20 కెప్టెన్ కీరోన్ పొలార్డ్ ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.

# ప్రభాస్ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ కోసం భారీ ప్లాన్స్..!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ - 'మహానటి' ఫేమ్ నాగ్ అశ్విన్ కాంబినేషన్ లో ఓ పాన్ వరల్డ్ మూవీ తెరకెక్కనున్న విషయం తెలిసిందే. స్టార్ క్యాస్టింగ్ తో హై టెక్నికల్ వాల్యూస్ తో రూపొందించే ఈ చిత్రాన్ని భారతీయ భాషలతో పాటు పలు విదేశీ భాషల్లో కూడా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. దీనికి తగ్గట్టుగానే నాగ్ అశ్విన్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో ప్రభాస్ కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొనే ను ఎంపిక చేశారు. అలానే కీలక పాత్ర కోసం బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ని తీసుకున్నారు.ఇదే క్రమంలో మరికొందరు బాలీవుడ్ స్టార్స్ ని ఈ ప్రాజెక్ట్ లోకి తీసుకురావాలని నాగ్ అశ్విన్ ఆలోచిస్తున్నారట. ఇందులో ప్రతినాయకుడి పాత్ర కోసం ఇటీవలే ఓ బాలీవుడ్ స్టార్ ని సంప్రదించారని బీ టౌన్ వర్గాలు చెబుతున్నాయి. అంతేకాదు ఇందులో మరో ఐదారుగురు ప్రముఖ హిందీ ఇండస్ట్రీ నటీనటులు నటించే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. పాన్ వరల్డ్ మూవీ కావడంతో పలు ఇతర ఇండస్ట్రీల స్టార్స్ తోపాటుగా విదేశీ నటులను కూడా తీసుకోవాలని డైరెక్టర్ ఆలోచిస్తున్నారట.ఇకపోతే ఈ చిత్రాన్ని సైన్స్ ఫిక్షన్ జోనర్ లో మూడో ప్రపంచ యుద్ధం నేపథ్యంలో రూపొందించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ - విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మేకర్స్ చెప్తున్నారట. దీనికి లెజండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాస్ మెంటర్ గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'సలార్' 'ఆదిపురుష్' సినిమాల షూటింగ్స్ పూర్తయిన వెంటనే నాగ్ అశ్విన్ సినిమా ప్రారంభం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ని వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వినీ దత్ భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు.

## 'మహేష్ - రాజమౌళి' ప్రాజెక్ట్ పై వస్తున్నవన్నీ ఊహాగానాలే: కేఎల్ నారాయణ

సూపర్ స్టార్ మహేష్ బాబు - దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. దుర్గా ఆర్ట్స్ బ్యానర్ లో కేఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. గతేడాది లాక్ డౌన్ టైంలో 'ఆర్.ఆర్.ఆర్' తర్వాత సినిమా మహేష్ తోనే ఉంటుందని జక్కన్న క్లారిటీ ఇచ్చాడు. ఈ కాంబోలో సినిమా ప్రకటన రాగానే అభిమానులందరూ ఖుషీ అయ్యారు. అదే సమయంలో ఈ క్రేజీ ప్రాజెక్ట్ గురించి రోజుకో రూమర్ వినిపిస్తూనే ఉంది. రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్.. మహేష్ కోసం ఓ జంగిల్ బేస్డ్ అడ్వెంచర్ స్టోరీ లైన్ అనుకుంటున్నారని.. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమాని ప్లాన్ చేస్తున్నారని చెప్పినట్లు బాలీవుడ్ మీడియా వెల్లడించింది. అయితే తాజాగా నిర్మాత కేఎల్ నారాయణ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అవన్నీ ఊహాగానాలే అని కొట్టిపారేశారు."మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో రాబోతున్న సినిమాకి బయట మీకు వినిపిస్తున్న వార్తలకి ఎటువంటి సంబంధం లేదు. అవన్నీ ఊహాగానాలు. నిజంగా చెప్పాలంటే సబ్జెక్ట్ ఏంటి.. ఎక్కడ చేస్తున్నాం అనేది నాకే తెలియదు. ఇంక మిగతా వాళ్ళకి ఎలా తెలుస్తుంది" అని నిర్మాత కేఎల్ నారాయణ తెలిపారు. రాజమౌళి స్టోరీ లైన్ మీద వర్క్ చేస్తున్నారని.. కాకపోతే ప్రస్తుతం ఆయన దృష్టంతా 'ఆర్.ఆర్.ఆర్' సినిమాపై ఉందని నిర్మాత పేర్కొన్నారు. మహేష్ బాబు తో ఎప్పటి నుంచో ఓ సినిమా చేయాలనే ప్లాన్ లో ఉన్నామని.. ఓ స్క్రిప్ట్ మీద 6 - 9 నెలలు వర్క్ చేసిన తర్వాత అది కరెక్ట్ గా రాకపోవడంతో విరమించుకున్నామని నారాయణ చెప్పారు."అదే సమయంలో మహేష్ - రాజమౌళి కాంబినేషన్లో చేస్తే బాగుంటుందని అనుకున్నాను. మహేష్ - రాజమౌళి కాంబో అనేది నా డ్రీమ్ ప్రాజెక్ట్. నా మైండ్ లో ఎప్పుడూ వాళ్ళిద్దతో చేయాలనేది ఉండేది" అని నిర్మాత చెప్పుకొచ్చారు. మహేష్ - రాజమౌళి లతో సినిమా గురించి ఏడేళ్ల క్రితమే డిస్కషన్ జరిగిందని.. ఇన్నేళ్ల తర్వాత కూడా తనతో సినిమా చేస్తున్నట్లు ప్రకటించినందుకు వాళ్లకు రుణ పడి ఉంటానని కేఎల్ నారాయణ చెప్పారు. కరోనా వల్ల 'ఆర్.ఆర్.ఆర్' డిలే కాకుండా ఈ ఏడాదే సెట్స్ పైకి వెళ్ళేదని.. 'ఆర్.ఆర్.ఆర్' పూర్తైన తర్వాతే మహేష్ తో రాజమౌళి సినిమా ఉంటుందని ఆయన క్లారిటీ ఇచ్చారు. రాజమౌళి ఎప్పుడంటే అప్పుడు మహేష్ సినిమా చేయడానికి రెడీగా ఉన్నాడని నారాయణ తెలిపారు.





# హిట్టు పడిందే ఆలస్యం.. వరుస ప్రాజెక్టులు ప్రకటించిన యువహీరో..!



టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ యూవి క్రియేషన్స్ ప్రస్తుతం భారీ బడ్జెట్ సినిమాలు నిర్మిస్తూనే మరోవైపు యూవి కాన్సెప్ట్స్ అనే న్యూ బ్యానర్ పై చిన్న సినిమాలను నిర్మిస్తోంది. అయితే ఈ బ్యానర్ లో మొదటి సినిమాగా తెరకెక్కింది 'ఏక్ మినీ కథ'. ఇంతవరకు తెలుగు సినిమాల్లో ప్రస్తావించని ఓ బోల్డ్ పాయింట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ సినిమా. ఇటీవలే 'ఏక్ మినీ కథ' డిజిటల్ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ లో రిలీజ్ అయింది. బోల్డ్ పాయింట్ అయినా జనాలకు కాన్సెప్ట్ బాగా కనెక్ట్ అయింది. అందుకే ఏక్ మినీ కథ మూవీ ఓటిటి వేదికగా మంచి సక్సెస్ అందుకుంది. 'డస్ సైజ్ మేటర్..?' అనే బోల్డ్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమాలో సంతోష్ శోభన్ హీరోగా నటించాడు. నిజానికి థియేట్రికల్ రిలీజ్ గురించి చాలా ప్రమోషన్స్ జరిపారు కానీ ఆఖరికి సినిమా ఓటిటి రిలీజ్ అయిపోయింది.ఇదిలా ఉండగా.. ఈ సినిమాతో యువహీరో సంతోష్ శోభన్ తన ఖాతాలో మొదటి హిట్ వేసుకున్నాడు. బోల్డ్ పాయింట్ అయినప్పటికీ సినిమాను మంచి హిట్ చేశారు ప్రేక్షకులు. మంచి ఫన్ కథనంతో మూవీ ఆకట్టుకుంటుంది. అయితే ఫస్ట్ హిట్ పడిందో లేదో అప్పుడే హీరో సంతోష్ తన తదుపరి సినిమాల గురించి సమాచారం బయటపెట్టాడు. దాదాపు ఈ హీరో టాలీవుడ్ బడా ప్రొడక్షన్స్ అన్నింటిలో ఒక్కో సినిమా ఓకే లైనప్ చేసుకున్నట్లు తెలుస్తుంది. అయితే మొదటగా చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన సంతోష్.. గోల్కొండ హైస్కూల్ అనే సినిమాలో మెరిసాడు. తర్వాత పేపర్ బాయ్ మూవీతో సోలో హీరోగా డెబ్యూ అయ్యాడు. కానీ ఆ సినిమా నిరాశపరిచింది.తాజాగా 'ఏక్ మినీ కథ' సంతోష్ కు ఫస్ట్ సక్సెస్ అందించింది. ఈ విషయాన్ని స్వయంగా హీరోనే లేటెస్ట్ మీడియా ఇంటరాక్షన్ లో ప్రస్తావించాడు. డైరెక్టర్ శోభన్ తనయుడుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న సంతోష్.. తదుపరి సినిమా కూడా యూవి క్రియేషన్స్ బ్యానర్ లోనే చేయనున్నట్లు తెలిపాడు. ఈ సినిమాతో పాటు లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా - వైజయంతి మూవీస్ బ్యానర్ లో ఓ సినిమా.. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో ఒకటి.. అలాగే ఓ డెబ్యూ డైరెక్టర్ తో ఓ సినిమా చేయనున్నాడట. వీటన్నిటితో పాటుగా సారంగ ప్రొడక్షన్స్ బ్యానర్ లో అభిషేక్ మహర్షి అనే నూతన దర్శకుడితో ఓ సినిమా చేయనున్నాడని స్వయంగా బయటపెట్టాడు. చూస్తుంటే త్వరలో సంతోష్ టాలీవుడ్ లో మోస్ట్ బిజీ హీరో అయ్యేలా ఉన్నడంటూ టాక్ నడుస్తుంది. మొత్తానికి ఈ మినీ కథ హీరో కెరీర్ బాగానే ప్లాన్ చేసుకుంటున్నాడు.

# కొన్నాళ్ల పాటు దేశం దాటేది లేదంటున్న నాగార్జున



టాలీవుడ్ తో పాటు ఇతర భాషల ఇండియన్ సినిమాలు ఎక్కువగా విదేశాల్లో చిత్రీకరణ జరుపుకోవడం చాలా కామన్. స్టార్ హీరోల ఎక్కువ సినిమాలో చిన్న షెడ్యూల్ కోసం అయినా విదేశాలకు వెళ్లడం కామన్ గా జరుగుతుంది. అదంతా ఒకప్పుడు. కాని ఇప్పుడు పూర్తిగా పరిస్థితి మారింది. విదేశాల్లో షెడ్యూల్స్ అంటే హీరోలు కాస్త భయపడుతున్నారు. బాబోయ్ ఈ సమయంలో ఇక్కడ షూటింగ్ అంటేనే కష్టంగా ఉంది ఇక విదేశాల్లో షూటింగ్ అంటే ఇంకెలా ఉంటుందో అనే ఆందోళన చాలా మందిలో కనిపిస్తుంది.నాగార్జున విదేశీ షెడ్యూల్ ను కొన్నాళ్ల పాటు పూర్తిగా అవైడ్ చేయాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన ప్రస్తుతం చేస్తున్న సినిమాలు మరియు చేయబోతున్న సినిమాలకు సంబంధించిన చిత్రీకరణ పూర్తిగా ఇండియాలోనే ఉండేలా ఆయన ప్లాన్ చేసుకుంటున్నాడట. విదేశాల్లో ఒకటి రెండు వారాల షెడ్యూల్ ను కూడా ఆయన కోరుకోవడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో షూటింగ్ లకు హాజరు అవ్వడమే చాలా సీరియస్ విషయం. ఇక విదేశాల్లో చిత్రీకరణ అంటే వద్దు బాబు అన్నట్లుగా నాగ్ దర్శకులతో వ్యాఖ్యలు చేశాడట.ఇటీవలే వైల్డ్ డాగ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నాగార్జున ప్రస్తుతం ప్రవీణ్ సత్తార్ దర్శకత్వంలో సినిమాను చేస్తున్నాడు. ఇందులో రా ఏజెంట్ గా నాగార్జున కనిపించబోతున్నట్లుగా ఇప్పటికే సమాచారం అందుతోంది. సెకండ్ వేవ్ ప్రభావం కాస్త తగ్గిన తర్వాత షూటింగ్ తిరిగి ప్రారంభించే అవకాశం ఉంది. దాంతో పాటు బంగార్రాజు సినిమా ను కూడా నాగార్జున లైన్ లో పెట్టాడు. ఇవి కాకుండా మరికొన్ని సినిమాలు కూడా చర్చల దశలో ఉన్నాయి. ఇవి అవి మొత్తం కూడా పూర్తిగా ఇండియాలో అది కూడా సాధ్యం అయినంత వరకు హైదరాబాద్ చుట్టు పక్కల మాత్రమే చేయాలని నాగార్జున భావిస్తున్నాడట.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**